# జనం రిపోర్టర్
తెలుగు దినపత్రిక

సంపుటి : 01 సంచిక : 120 ఎడిటర్ : మార్పు సాయికుమార్ పేజిలు : 8, వెల రూ. 5, శుక్రవారం - 09 - ఆగస్టు - 2024

Publisher from Srikakulam: circulated at vijayanagaram Visakhapatnam East Godavari West Godavari Krishna gunturu Prakasam Kurnool Nellore Chittoor Kadapa ananthapuram Hyderabad



విలేకరులు కావలెను

జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న జనం రిపోర్టర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను. అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు

సంప్రదించండి: 9398 15 6948


## టూర్ ఆగస్టు 13వ తేదీన నుంచి ప్రారంభం




ఐఆర్‌సీటీసీ అదిరిపోయే ఆఫర్..

దాదాపు టూరిస్టులు కేరళకు వెళ్లేందుకు ప్రయారిటీ ఇస్తారు

భారతదేశంలో అద్భుతమైన టూరిస్ట్ స్పాట్స్ ఉన్న రాష్ట్రాల్లో కేరళ

## తొలి వందే భారత్ ట్రయల్ రన్..

దేశ ఆర్థిక రాజధాని ముంబై-అహ్మదాబాద్ మధ్య త్వరలో వందే భారత్ రైలు ప్రారంభం కానుంది. రేపు (ఆగస్టు 9న) 20 కోచ్‌లతో తొలి వందేభారత్ రైలు ట్రయల్‌ని భారతీయ రైల్వే నిర్వహించబోతోంది. 130 కి.మీ వేగంతో ప్రయాణించే ఈ రైలును తొలిసారిగా




## ఆమె బృందం మొత్తం కట్టుబట్టలతో దేశాన్ని విడిచి వచ్చేసింది.

భారత్‌కి వచ్చాక ఆఫీసర్లు నిత్యావసరాల కొనుగోలులో వారికి సాయం చేసినట్లు తెలుస్తోంది.

హసీనా బృందంతో జాతీయ భద్రతా సలహాదారుడు అజిత్ ధోబాల్ వారితో నిరంతరం




## చైతూకి మళ్లీ పెళ్లి..

- చై రెండో పెళ్లి విషయంపై సామ్ ఎలా రియాక్ట్ అవుతుంది అన్న చర్చ నడుస్తోంది.
- అక్కినేని కుటుంబానికి తొలి పెళ్లి కలిసి రాలేదేమో?
- సమంతని ప్రేమించి, ఇంట్లో వాళ్లని ఒప్పించి పెళ్లి చేసుకొన్నాడు.



అక్కినేని నాగచైతన్య శోభిత ధూళిపాళ్లకు

# చంద్రబాబును ఇరికించిన జగన్

వైఎస్ జగన్ చంద్రబాబును వక్ఫ్ చట్ట సవరణ బిల్లు విషయంలో ఇరికించారు.

జగన్ మోడీకి షాక్ ఇచ్చి చంద్రబాబును ఇరికించారు.

పార్లమెంటులో కేంద్ర ప్రభుత్వం తీసుకు వస్తున్న ఈ బిల్లుకు మద్దతు తెలిపిన చంద్రబాబు,

జగన్ తన చర్యతో ముస్లిం మైనారిటీలకు దగ్గరయ్యే ప్రయత్నం

కేంద్రానికి అనుకూలంగా ఉంటే ముస్లిం మైనారిటీలకు బాబు దూరం కావలసి వస్తుంది.




ఊహించని విధంగా వైఎస్ జగన్ చంద్రబాబును వక్ఫ్ చట్ట సవరణ బిల్లు విషయంలో ఇరికించారు. 2013 నాటి వక్ఫ్ బోర్డ్ చట్టాన్ని తిరిగి సవరించేందుకు కేంద్రం ఈరోజు లోక్సభలో బిల్లు ప్రవేశపెట్టగా ఈ బిల్లును విపక్ష ఇండికూటమిలోని అన్ని రాజకీయ పార్టీలు వ్యతిరేకించాయి.

ఇక ఎన్డీఏ కూటమిలోని పార్టీలు మద్దతు తెలుపగా టిడిపి కూడా ఈ బిల్లు పైన తన మద్దతును ప్రకటించింది. వైసిపి ఈ బిల్లును వ్యతిరేకించింది. దీంతో జగన్ మోడీకి షాక్ ఇచ్చి చంద్రబాబును ఇరికించారు. ఈ క్రమంలో చంద్రబాబుపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ముస్లిం మైనారిటీలు ఒత్తిడి తెస్తున్నారు. వివాదాస్పద వక్ఫ్ సవరణ చట్టాన్ని వ్యతిరేకించి సెలెక్ట్ కమిటీకి పంపాలని ఈ క్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి వినతి పత్రాన్ని ముస్లిం మైనారిటీ సంఘాలు అందించాయి.

చంద్రబాబుపై ముస్లిం మైనారిటీల ఒత్తిడి

ఈ సందర్భంగా మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు ఫారూఖ్ షిబ్లీ, సీఎం గారికి వినతి పత్రాన్ని అందిస్తూ వివాదాస్పద వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుపై ముస్లిం సమాజానికి అనేక అపోహలు ఉన్నందున సమగ్ర చర్చ జరిగే విధంగా సెలెక్ట్ కమిటీకి పంపాలని విజ్ఞప్తి చేశారు. దీంతో ముస్లిం మైనారిటీల విజ్ఞప్తిపై సానుకూలంగా స్పందిస్తూ సీఎం ముస్లింలకు అన్ని విధాలుగా మా పార్టీ అండగా ఉంటుందని అన్నారు.

జగన్ చర్యతో చంద్రబాబుకు తలనొప్పి

అయితే పార్లమెంటులో కేంద్ర ప్రభుత్వం తీసుకు వస్తున్న ఈ బిల్లుకు మద్దతు తెలిపిన చంద్రబాబు, ఇప్పుడు ముస్లిం మైనారిటీల ఒత్తిడితో ఈ బిల్లు విషయంలో ఏం చేయబోతున్నారు అన్నది ఆసక్తిని రేకెత్తిస్తుంది. జగన్ తన చర్యతో ముస్లిం మైనారిటీలకు దగ్గరయ్యే ప్రయత్నం చేసి, చంద్రబాబుకు వారిని దూరం చేసే ప్లాన్ చేశారు.

చంద్రబాబు ఏం చేస్తారు?

అదే విధంగా రాష్ట్రంలోని మైనారిటీ మంత్రి ఫరూక్ కి కూడా ముస్లిం మైనారిటీలు వినతి పత్రాన్ని అందించారు. వివాదాస్పద వక్ఫ్ సవరణ చట్టాన్ని వ్యతిరేకించాలని వారు కోరారు. ముస్లిం మైనారిటీలు కోరుతున్నట్టు చంద్రబాబు వారికి అనుకూలంగా నిర్ణయం తీసుకుంటే ఎన్డీఏ ప్రభుత్వం నిర్ణయాన్ని వ్యతిరేకించాల్సి వస్తుంది. లేదు కేంద్రానికి అనుకూలంగా ఉంటే ముస్లిం మైనారిటీలకు బాబు దూరం కావలసి వస్తుంది. మొత్తానికి జగన్ సరైన సమయంలో అటు కేంద్రానికి ఇటు రాష్ట్ర ప్రభుత్వానికి గట్టి షాక్ ఇచ్చారు.

## కాంగ్రెస్ ఎంపీలపై నిఘా..

- లోక్‌సభలో కాంగ్రెస్ పక్ష నేతగా రాహుల్‌గాంధీ ఎంపీలు ఎన్నుకున్నారు.
- 2029 ఎన్నికల కోసం కాంగ్రెస్ ఇప్పటికే కసరత్తు ప్రారంభించింది.
- లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆదేశాలతో ఈ మేరకు చర్యలు తీసుకున్నారట.
- లోక్‌సభలో 2019తో పోలిస్తే ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎంపీల సంఖ్య గణనీయంగా పెరిగింది.



**హైదరాబాద్,**కాంగ్రెస్ పార్టీ 2014లో అధికారం కోల్పోయిన తర్వాత పదేళ్ల పాటు ప్రతిపక్ష హోదాను దక్కించుకోలేదు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో ప్రధాన ప్రతిపక్ష హోదాను దక్కించుకుంది. లోక్‌సభలో కాంగ్రెస్ పక్ష నేతగా రాహుల్‌గాంధీ ఎంపీలు ఎన్నుకున్నారు. అయినప్పటికీ తాను ఏకపక్షంగా వ్యవహరించనని, ఎంపీల అందరి అభిప్రాయంతోనే ముందుకు వెళ్తామని రాహుల్ ప్రకటించారు. 2029 ఎన్నికల కోసం కాంగ్రెస్ ఇప్పటికే కసరత్తు ప్రారంభించింది. పార్టీ బలాన్ని పెంచుకోవడంపై రాహుల్ ప్రత్యేక దృష్టి కేంద్రీకరించడంతో పాటు.. ఎంపీల పనితీరుపై ఫోకస్ పెట్టినట్లు తెలుస్తోంది. దీనిలో భాగంగా పార్లమెంట్‌లో తమ ఎంపీల పనితీరు, చురుకుదనంపై కాంగ్రెస్ పార్టీ నిఘా పెట్టినట్లు తెలుస్తోంది. లోక్‌సభలో ప్రతిపక్ష నేత

## ముఖ్యమంత్రిగా ఉన్న వ్యక్తి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి ..

### చంద్రబాబు పాలనపై వైఎస్ జగన్ విసుర్లు




అధికారం ఉంది కదా అని చంద్రబాబు విలువలకు తిలోదకాలు ఇచ్చి దారుణలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు.

మెజార్టీ లేకున్నా దొడ్డిదారిన గెలిచేందుకు చంద్రబాబు కూటమి ఎత్తులు వేస్తుందని ఆరోపించారు.

## ఇప్పటి హీరో అడవిలో చెట్లు నరికి స్మగ్లింగ్ చేస్తున్నాడు




- 40 సంవత్సరల క్రితం సినిమాల్లో హీరో అడవులను కాపాడే వాడని,
- రాష్ట్ర అటవీ శాఖ మంత్రి ఈశ్వర్ బి ఖండ్రేతో పవన్ కల్యాణ్ భేటీ అయ్యారు.
- అడవుల్లో చెట్లను నరికి స్మగ్లింగ్ చేస్తున్నాడని వ్యాఖ్యానించారు.

మహాలక్ష్మి పథకంలో భాగంగా రూ.500 కే గ్యాస్ సిలిండర్ అందిస్తున్నారు.

రాష్ట్రవ్యాప్తంగా 44.10 లక్షల కుటుంబాలకు రాయితీ సిలిండర్లు అందుతున్నాయి.

రూ.500 సిలిండర్, రైతు భరోసా కింద రూ.15వేలు,

ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, ఇందిరమ్మ ఇళ్లు, విద్యార్థులకు రూ.5 లక్షల

రేషన్ కార్డులు ఉన్నవారే ఈ పథకానికి అర్హులని ప్రభుత్వం నిర్ణయించింది.

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ప్రధాన కారణం ఎన్నికల ప్రచారంలో ప్రకటించిన ఆరు గ్యారంటీలు. అధికారంలోకి వచ్చిన తర్వాత రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఒక్కొక్కటిగా అమలు

## రూ.500కే సిలిండర్ అందుతోంది.




చేసుకుంటూ వస్తోంది. మహాలక్ష్మి పథకంలో భాగంగా రూ.500 కే గ్యాస్ సిలిండర్ అందిస్తున్నారు. రేషన్ కార్డులు ఉన్నవారే ఈ పథకానికి అర్హులని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రజల నుంచి దరఖాస్తులు ఆహ్వానించగా 39 లక్షల కుటుంబాలను అర్హులుగా గుర్తించారు. సరైన వివరాలను నమోదు చేయనివారిని అనర్హులుగా నిర్ణయించారు.

వివరాలు సరిచేసినవారికి కూడా

ప్రజలు గ్యాస్ సిలిండర్ కు సంబంధించిన యునిక్ ఐడీ ఇవ్వవకపోవడంవల్ల రాయితీని పొందలేకపోతున్నారు. అయితే సరైన వివరాలను ఇవ్వనివారు ప్రజాపాలన కేంద్రాల్లో తిరిగి వివరాలు అందిస్తే వారిని అర్హులుగా నిర్ణయించనుంది. ఇలాంటివారు 4.60 లక్షల మంది ఉండగా, వారంతా వివరాలను తిరిగి సమర్పించారు. ప్రస్తుతం వీరికి కూడా రూ.500కే సిలిండర్ అందుతోంది. రాష్ట్రవ్యాప్తంగా 44.10 లక్షల కుటుంబాలకు

# జగన్‌ను ఆ పార్టీ నేతలే భరించలేకపోతున్నారు..



వైసీపీ నేతలు రాజీనామాలు చేసి ఇతర పార్టీల్లో చేరుతున్నారని తెలిపారు

జగన్ రెడ్డి తాను మళ్లీ సీఎం కుర్చీపైన కూర్చుంటానంటూ పగటి కలలు కంటున్నారన్నారు.

జగన్‌ను ప్రజలు మాత్రమే కాదు..ఆయన పార్టీ నేతలూ భరించలేకపోతున్నారని మంత్రి అనగాని సత్యప్రసాద్ వ్యాఖ్యల

అమరావతి, ఆగస్టు 8: జగన్‌ను ప్రజలు మాత్రమే కాదు..ఆయన పార్టీ నేతలూ భరించలేకపోతున్నారని మంత్రి అనగాని సత్యప్రసాద్ వ్యాఖ్యలు చేశారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. పులివెందుల ఎమ్మెల్యే జగన్ రెడ్డి విలువలు, విశ్వసనీయత గురించి మాట్లాడుతుంటే నవ్వొస్తోందన్నారు.

## ఏపీ సర్కార్ కీలక నిర్ణయం..

### జీవన్మృతులకు అధికారికంగా అంత్యక్రియలు




- జీవన్మృతులకు ప్రభుత్వం తరుపున అంత్యక్రియలు జరుపాలని ఏపీ ప్రభుత్వం
- జీవన్మృతుడికి సంబంధించిన భౌతిక కాయానికి తగిన గౌరవం ఇస్తూ, ప్రభుత్వం
- అవయవదానానికి సంబంధించిన సమాచారాన్ని జిల్లా కలెక్టర్,

## టీడీపీ పొలిట్‌బ్యూరో కీలక నిర్ణయం..



టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన పొలిట్ బ్యూరో సమావేశమైంది.

సముచిత స్థానం కల్పించాలని పొలిట్‌బ్యూరో నిర్ణయించిందన్నారు..

రెండు ప్రాజెక్టులను గత ప్రభుత్వం విధ్వంసం చేసింది.

కేంద్రం అందించిన సాయంపై పొలిట్ బ్యూరో హర్షం వ్యక్తం

వైసీపీ చేసే దుష్ప్రచారాన్ని తిప్పికొట్టే అంశం మీద మాట్లాడుకున్నామని వెల్లడించారు..

పవన్ కల్యాణ్ పట్టుదల అవసరమని ప్రజలు భావించారు.

అమరావతి: టీడీపీ పొలిట్‌బ్యూరో సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకుంది.. మంగళగిరిలోని తెలుగు దేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో సీఎం, టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన పొలిట్ బ్యూరో సమావేశమైంది.

## ముఖ్యమంత్రిగా ఉన్న వ్యక్తి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి ..

### మొదటి పేజి తరువాయి

అమరావతి : ముఖ్యమంత్రిగా పని చేసే వ్యక్తి ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత ఉంటుందని మాజీ సీఎం, వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ తెలిపారు. అధికారం ఉంది కదా అని చంద్రబాబు విలువలకు తిలోదకాలు ఇచ్చి దారుణలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. గురువారం ఆయన ఉమ్మడి విశాఖపట్నం జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో నర్సీపట్నం, పెందుర్తి , పాయకరావుపేట నియోజకవర్గంలోని స్థానిక సంస్థల ప్రతినిధులు ఎంపీటీసీ, జడ్పీటీసీలతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జగన్ వారితో మాట్లాడారు. నిన్న జరిగిన విశాఖ జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ ఎన్నికల్లో అధికార పార్టీ అన్యాయంగా వ్యవహరించారని దుయ్యబట్టారు. మెజార్టీలేని చోట ప్రలోభాలకు గురిచేయడం, పోలీసులతో భయపెట్టి ఓట్లు వేయించు కున్నారని విమర్శించారు. రాబోయే విశాఖ ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసీపీకి 600 మంది ప్రజా ప్రతినిధులు ఉన్నారని, టీడీపీకి 2 వందల మంది ప్రజాప్రతినిధులే ఉండగా పోటీకి సై అంటున్నారని తెలిపారు. మెజార్టీ లేకున్నా దొడ్డిదారిన గెలిచేందుకు చంద్రబాబు కూటమి ఎత్తులు వేస్తుందని ఆరోపించారు. ఈ ఎన్నికల్లో వైసీపీకి చెందిన ప్రజాప్రతినిధులు ఇచ్చే తీర్పు చాలా కీలకమని ఉద్ఘాటించారు. అధికార, ధనబలంతో చంద్రబాబు దారుణాలు చేస్తున్నారని, ప్రతి ఒక్కరినీ డబ్బుతో కొనలేరన్న సంకేతాలు పంపాలని సూచించారు. రాబోయే రోజుల్లో వైసీపీ శ్రేణులు ప్రజలకు మరింత చేరువై పనిచేస్తే ప్రజలే చంద్రబాబును నామరూపాల్లేకుండా చేస్తారని వెల్లడించారు. రాష్ట్రంలో జగన్ గురించి మాట్లాడితే ఎవరిని అడిగినా పలావు పెట్టాడు అంటారు. చంద్రబాబు గురించి అడిగితే బిర్యానీ పెడతానని మోసం చేశాడని అంటున్నారు. ఇప్పుడు పలావు పోయింది. బిర్యానీ పోయింది' అని అన్నారు.

## చైతూకి మళ్లీ పెళ్లి..

### మొదటి పేజి తరువాయి

గురువారం ఉదయం నిశ్చితార్థం జరిగింది. ఈ విషయాన్ని ఫొటోలతో నాగార్జున ఎక్స్ వేదికగా వెల్లడించారు. జీవితాంతం ఆనందంగా, ప్రేమగా ఉండాలని ఆయన అభిలషిస్తూ ట్వీట్ చేశారు. అయితే సోషల్ మీడియాలో నెటిజన్లు మాత్రం అప్పుడే ట్రోలింగ్ మొదలుపెట్టారు. అక్కినేని కుటుంబానికి తొలి పెళ్లి కలిసి రాలేదేమో? నాగార్జునది రెండో పెళ్లే. సుమంత్ పెళ్లి కూడా డిస్టర్బ్ అయింది. సుప్రియకు కూడా పెళ్లి కలసి రాలేదు. నాగచైతన్య విషయంలోనూ అదే జరిగింది. సమంతని ప్రేమించి, ఇంట్లో వాళ్లని ఒప్పించి పెళ్లి చేసుకొన్నాడు. ఆ సంసారం నాలుగేళ్లు హాయిగానే సాగింది. ఆ తర్వాత ఇద్దరూ విడాకులు తీసుకున్నారు. చైతూ ఇప్పుడు శోభితతో నిశ్చితార్థం జరుపుకొన్నాడు. త్వరలోనే అక్కినేని కుటుంబంలో పెళ్లి బాజాలు మోగుతాయి. అయితే ఇప్పుడంతా సమంత మీదే దృష్టి పెట్టారు. మరి సమంత మాటేమిటి? సమంత కూడా మరో పెళ్లి చేసుకొంటుందా? అసలు చై రెండో పెళ్లి విషయంపై సామ్ ఎలా రియాక్ట్ అవుతుంది అన్న చర్చ నడుస్తోంది. అయితే సమంత నాగచైతన్యతో విడాకులు తీసుకున్నాక ఇద్దరూ హుందాగానే వ్యవహరించారు. ఒకరి మీద ఒకరు ప్రత్యేక్షంగా ఎక్కడా కామెంట్స్ చేసుకోలేదు. అయితే సమంత తన భావోద్వేగాల్ని అదుపులో పెట్టుకోవాలని చూడలేదు. కుదిరిన ప్రతిసారీ పరోక్షంగా తన ఫీలింగ్స్‌ని కొటేషన్స రూపంలోనో, ఇంకోలాగానో సోషల్ మీడియా ద్వారా షేర్ చేసుకునేది. సమంత ఓ పోస్ట్ పెడితే అది ప్రత్యక్షంగానో, పరోక్షంగానో చైతూని గుర్తు చ్టేసలా ఉంటుందని ఆమె అభిమానులు కామెంట్స్ చేస్తుండేవారు. మరి ఈసారి సమంత ఎలా స్పందిస్తుందన్నది ఆసక్తికరం. చై-సమంత విడిపోయిన తరవాత కనీసం సినిమా వేడుకల్లో కూడా ఎక్కడా ఎదురుపడలేదు. ఒకరి గురించి ఒకరు నేరుగా మాట్లాడిన దాఖలాలు లేవు. ఎవరి జీవితం వాళ్లదే అన్నట్టు కొత్త మార్గంలో ప్రయాణించారు. మరి ఇప్పుడు కూడా సమంత అలానే ఉంటుందా? ఇది సున్నితమైన విషయం కాబట్టి దాని జోలికి వెళ్లకుండా హుందాగా ప్రవర్తిస్తుందా? లేదంటే చైతూని ఉద్దేశించి ఏమైనా మాట్లాడుతుందా అని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## ఇప్పటి హీరో అడవిలో చెట్లు నరికి స్మగ్లింగ్ చేస్తున్నాడు

### మొదటి పేజి తరువాయి

బెంగళూరు: బెంగళూరు పర్యటనలో ఉన్న డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. సినిమా హీరోల గురించి ఆసక్తికరంగా స్పందించారు. 40 సంవత్సరల క్రితం సినిమాల్లో హీరో అడవులను కాపాడే వాడని, కానీ ఇప్పుడు హీరో అడవుల్లో చెట్లను నరికి స్మగ్లింగ్ చేస్తున్నాడని వ్యాఖ్యానించారు. ఇది ప్రస్తుతం సినిమా పరిస్థితి అని ఆయన అభివర్ణించారు. కాగా ఇవాళ (గురువారం) బెంగళూరు నగరంలో కర్ణాటక రాష్ట్ర అటవీ శాఖ మంత్రి ఈశ్వర్ బి ఖండ్రేతో పవన్ కల్యాణ్ భేటీ అయ్యారు. కర్ణాటక ప్రభుత్వంతో వన్య ప్రాణి, అటవీ సంరక్షణ అంశాలపై చర్చించేందుకు పవన్ కర్ణాటక వెళ్లారు. కర్ణాటక ప్రభుత్వ ప్రతినిధులు ఆయనకు సాదర స్వాగతం పలికారు. ఆ రాష్ట్ర బయో ఎనర్జీ డెవలప్మెంట్ బోర్డు ఛైర్మన్ సుధీంద్ర, బోర్డు సలహాదారు భరత్ సుబ్రహ్మణ్యం, తదితరులు ఆహ్వానం పలికారు. ఇక పర్యటనలో భాగంగా కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధ రామయ్యతో కూడా పవన్ కల్యాణ్ భేటీ అయ్యారు.

**పవన్ కర్ణాటక ఎందుకు వెళ్లారంటే..?**

కాగా ఆంధ్రప్రదేశ్‌లోని చిత్తూరు జిల్లా పరిధిలో, పార్వతీపురం ప్రాంతంలో ఏనుగులు ఊళ్ల మీదకు వచ్చి పంటలు నాశనం చేస్తున్నాయి. అంతేకాదు ప్రాణ హాని కూడా కలిగిస్తున్నాయి. ఇలా వచ్చే ఏనుగులను తిరిగి అడవిలోకి తరిమేందుకు కుంకీ ఏనుగులు అవసరమవుతాయి. కుంకీ ఏనుగులు కర్ణాటక దగ్గర ఉండడంతో కొన్ని కుంకీ ఏనుగులు ఏపీకి ఇచ్చేలా కర్ణాటక అటవీ శాఖతో చర్చలు జరిపేందుకు పవన్ కర్ణాటక వెళ్లారు. ఇందులో భాగంగా కర్ణాటక రాష్ట్ర అటవీ శాఖ మంత్రి ఈశ్వర్ బి. ఖండ్రేతో చర్చలు జరిపారు.

## జగన్‌ను ఆ పార్టీ నేతలే భరించలేకపోతున్నారు..

### మొదటి పేజి తరువాయి

ఇచ్చిన హామీల్లో కేవలం 13 శాతం మాత్రమే అమలు చేసి ప్రజలకు పంగనామాలు పెట్టిన జగన్‌కు హామీల అమలులో చంద్రబాబును విమర్శించే నైతిక హక్కు లేదన్నారు.

**జన్మభూమిని తిరిగి ప్రారంభించే దిశగా అడుగులు..**

జగన్‌ను రాష్ట్ర ప్రజలు మాత్రమే కాదు.. ఆయన పార్టీ నేతలు కూడా వద్దనుకుంటున్నారన్నారు. పొలోమని పెద్ద సంఖ్యలో వైసీపీ నేతలు రాజీనామాలు చేసి ఇతర పార్టీల్లో చేరుతున్నారని తెలిపారు. ఈ కారణంగానే విశాఖ కార్పొరేషన్ స్టాండింగ్ కౌన్సిల్లోనే కాదు.. స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ వైసీపీకి ఓటమి ఖాయమని స్పష్టం చేశారు. వరుసగా అన్ని ఎన్నికల్లో ఓడిపోతున్నా జగన్‌కు తత్వం బోధపడడం లేదని, ఓటమి నుంచి పాఠాలు నేర్చుకోవడం లేదన్నారు. జగన్ రెడ్డి తాను మళ్లీ సీఎం కుర్చీపైన కూర్చుంటానంటూ పగటి కలలు కంటున్నారన్నారు.

ముగిసిన టీడీపీ పొలిట్ బ్యూరో సమావేశం.. పలు కీలక విషయాలపై చర్చ..!!

జగన్ మానసిక స్థితి బాగోలేదని ఆయన చెల్లెలు చెప్పింది నిజమే అన్నట్లుగా ఆయన వ్యవహరిస్తున్నారని వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వం ఏర్పడిన రెండు నెలలకే అన్ని వ్యవస్థలూ విఫలమయ్యాయని జగన్ పిచ్చి ప్రేలాపనలు పేలుతున్నారని మండిపడ్డారు. వైసీపీ పాలన చేసిన గాయాల నుంచి ప్రజల ఇంకా కోలుకోలేదన్నారు. 11 సీట్ల మాత్రమే ఇచ్చి ఆ పార్టీని అధ:పాతాళానికి తొక్కిన ప్రజలు... నిజంగా జగన్ ప్రజలకు బిర్యానీనే పెట్టి ఉంటే ఎన్నికల్లో ప్రజలెందుకు దారుణంగా ఓడించారని మంత్రి అనగాని సత్యప్రసాద్ ప్రశ్నించారు.

## టూర్ ఆగస్టు 13వ తేదీన నుంచి ప్రారంభం

### మొదటి పేజి తరువాయి

2024: వర్షాకాలంలో ప్రకృతి పచ్చదనంతో రమణీయంగా ఉంటుంది. అందుకే.. ఈ సీజన్‌లో చాలా మంది టూర్స్ ప్లాన్ చేస్తుంటారు. ముఖ్యంగా దేవ భూమి కేరళ ఈ సీజన్‌లో చాలా అందంగా ఉంటుంది. అందుకే.. దాదాపు టూరిస్టులు కేరళకు వెళ్లేందుకు ప్రయారిటీ ఇస్తారు. అయితే, టూరిస్టులను దృష్టిలో ఉంచుకుని.. ఐఆర్‌సీటీసీ అదిరిపోయే టూర్ ప్యాకేజీ ప్రకటించింది. ఈ టూర్ ప్యాకేజీ కింద కేరళలోని మున్నార్, తేక్కడి, కన్యాకుమారి, త్రివేంద్రం వంటి అందమైన ప్రదేశాలను సందర్శించే అవకాశం కల్పిస్తోంది. భారతదేశంలో అద్భుతమైన టూరిస్ట్ స్పాట్స్ ఉన్న రాష్ట్రాల్లో కేరళ టాప్ లిస్ట్‌లో ఉంటుందని చెప్పుకోవచ్చు. అందుకే ఈ రాష్ట్రానికి పర్యాటకుల తాకిడీ ఎక్కువగా ఉంటుంది. దేశం నుంచే కాదు.. ప్రపంచ నలు మూలల నుంచి పర్యాటకులు కేరళకు వస్తుంటారు. ఇక్కడి బీచ్‌లు, నదులు, అడవి అందాలు పర్యాటకులను ఎంతగానో ఆకట్టుకుంటాయి. ఈ నేపథ్యంలోనే కేరళ టూర్ ప్యాకేజీని ప్రకటించింది. తక్కువ ధరలోనే ఎక్కువ ప్రాంతాలను విజిట్ చేయడంతో పాటు.. మంచి సౌకర్యాలను కూడా పొందవచ్చు. ఎసెన్స్ ఆఫ్ కేరళ పేరుతో ఐఆర్‌సీటీసీ ప్యాకేజీని ప్రకటించింది. ఈ ప్యాకేజీ కోడ్ 046. 7 రాత్రులు, 8 రోజుల ఈ టూర్ ప్యాకేజీ కింద మున్నార్, తేకుడి, కన్యాకుమారి, త్రివేంద్రంలో పర్యటించవచ్చు. ఈ టూర్ ప్యాకేజీలో ప్రయాణికులకు క్యాబ్ ఫెసిలిటీ కూడా ఉంది. ఈ టూర్ ఆగస్టు 13వ తేదీన కొచ్చి నుంచి ప్రారంభం కానుంది. ఇక ఈ ప్యాకేజీ కింద ప్రయాణించే వారు ఏ అంశంపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ఆహారం, వసతి సహా అన్ని సౌకర్యాలను ఐఆర్‌సీటీసీ ఏర్పాటు చేస్తుంది. ప్యాకేజీలో బీమా సౌకర్యం కూడా ఉంటుంది. ఇక ఛార్జీల విషయానికి వస్తే.. ఈ టూర్ ప్యాకేజీలో ఒక్కరికి రూ. 73,690 ఛార్జీ చెల్లించాల్సి ఉంటుంది. అదే సమయంలో ఇద్దరు ప్రయాణికులైతే.. ఒక్కొక్కరికి రూ. 38,320 చొప్పున ఛార్జీ ఉంటుంది. అంటే ఇద్దరు వ్యక్తులకు ఒకే గది, ఫెసిలిటీస్ కేటాయిస్తారు. ముగ్గురు వ్యక్తులయితే ఒక వ్యక్తికి రూ. 29,335 చొప్పున ఛార్జీ ఉంటుంది. మరెందుకు ఆలస్యం.. టూర్ ప్యాకేజీని వెంటనే బుక్ చేసుకోండి. పూర్తి సమాచారం కోసం ఈ లింక్ క్లిక్ చేయండి.

## ఏపీ సర్కార్ కీలక నిర్ణయం..

### మొదటి పేజి తరువాయి

అమరావతి : బ్రెయిన్ డెడ్ అయి అవయవదానం చేసే జీవన్మృతులకు ప్రభుత్వం తరుపున అంత్యక్రియలు జరుపాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం గురువారం కొత్త మార్గదర్శకాలను విడుదల చేసింది. అవయవదానానికి సంబంధించిన సమాచారాన్ని జిల్లా కలెక్టర్, ప్రభుత్వ ఆసుపత్రిలోని డీన్, మెడికల్ సూపరింటెండెంట్ లేదా జీవన్‌దాన్ కార్యక్రమంలో నమోదైన ఆస్పత్రుల నుంచి సమాచారం ఇవ్వాలని సూచించింది. ముందుగా ఏపీ స్టేట్ ఆర్గాన్ టిష్యూస్ ట్రాన్స్ ప్లాంటేషన్ ఆర్గనైజేషన్‌కు ఆలస్యం లేకుండా సమాచారం ఇవ్వాలని ఉత్తర్వులో పేర్కొన్నారు. జీవన్మృతుడికి సంబంధించిన భౌతిక కాయానికి తగిన గౌరవం ఇస్తూ, ప్రభుత్వం తరుపున అంత్యక్రియలకు రూ. 10 వేల ఆర్థిక సాయంతో పాటు జిల్లా కలెక్టర్ తరపున ప్రభుత్వ ప్రతినిధిగా ఒకరు హాజరు కావాలని సూచించింది.

# తొలి వందే భారత్ ట్రయల్ రన్..

### మొదటి పేజి తరువాయి



ట్రయల్ చేయనున్నారు. అహ్మదాబాద్-వడోదర-సూరత్-ముంబై సెంట్రల్ మధ్య రైలు ట్రయల్ రన్ జరుగనుంది. ఉదయం 7 గంటలకు అహ్మదాబాద్ స్టేషన్ నుండి బయలుదేరి మధ్యాహ్నం 12:15 గంటలకు ముంబై సెంట్రల్ చేరుకుంటుంది. ప్రస్తుతం దేశంలోని పెద్ద నగరాల మధ్య 16 కోచ్‌లతో.. చిన్న నగరాల మధ్య 8 కోచ్‌లతో వందే భారత్ రైలును నడుపుతున్నారు.

విపక్షాల ఆందోళనతో "పార్లమెంట్ కమిటీ"కి వక్ఫ్ బిల్లు..

ప్రస్తుతానికి 16-16 కోచ్‌ల రెండు వందేభారత్ రైళ్లు అహ్మదాబాద్-ముంబై మార్గంలో నడుస్తున్నాయి. ఈ రెండు రైళ్లు ఈ దూరాన్ని చేరుకోవడానికి దాదాపు ఐదున్నర గంటల సమయం పడుతుంది. ఈ రెండు రైళ్ల నుంచి 100 శాతం రెస్పాన్స్, ఆక్యుపెన్సీ అందుతుంది. ఈ క్రమంలో దీన్ని దృష్టిలో ఉంచుకుని.. దేశంలోనే మొట్టమొదటి 20 కోచ్‌ల వందే భారత్ రైలును ఈ రెండు నగరాల మధ్య నడపాలని రైల్వేశాఖ భావించింది. ఈ క్రమంలో.. ఈ రైలు ట్రయల్ రన్ కు సన్నాహాలు ప్రారంభమయ్యాయి. రైల్వే మంత్రిత్వ శాఖకు చెందిన రీసెర్చ్ డిజైన్ అండ్ స్టాండర్డ్స్ ఆర్గనైజేషన్ ఆగస్టు 9న అహ్మదాబాద్-వడోదర-సూరత్-ముంబై సెంట్రల్ మధ్య ట్రయల్‌ను ఆమోదించింది. ఈ మేరకు పశ్చిమ రైల్వే జోన్ జనరల్ మేనేజర్ కార్యాలయానికి రైల్వేశాఖ ఆదేశాలు జారీ చేసింది.

2024: సెమీస్‌కి చేరిన భారత రెజ్లర్ అమన్ సెహ్రావత్..

యొక్క స్పీడ్ సర్టిఫికేట్ ఆధారంగా 20 కోచ్?ల వందే భారత్ రైలు వేగం గరిష్టంగా 130 కి.మీ. గంట. ఈ రైలు ట్రయల్ రన్ సమయంలో భద్రతపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటారు. అన్ని గేట్లు, ఆక్రమణలు.. విరిగిన, తప్పిపోయిన బారికేడింగ్ సైట్ల వద్ద %ాఖీ% సిబ్బందిని మోహరిస్తారు. ఈ రైలు నడిచే మార్గంలో దాదాపు 50 శాతం అంటే 792 రూట్ కి.మీ పశ్చిమ రైల్వే పరిధిలో ఉంటుందని రైల్వే అధికారులు చెబుతున్నారు. మరోవైపు.. ఈ రైల్వే మార్గంలో పశువుల కంచె, గోడకు కంచె పనులు దాదాపుగా పూర్తయ్యాయి.

# టీడీపీ పొలిట్‌బ్యూరో కీలక నిర్ణయం..

### మొదటి పేజి తరువాయి

ఈ సమావేశం ముగిసిన తర్వాత మీడియాతో మాట్లాడిన ఏపీ టీడీపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ రావు.. కార్యకర్తలకు నామినేటెడ్ పదవులిచ్చి వారికి సముచిత స్థానం కల్పించాలని పొలిట్‌బ్యూరో నిర్ణయించిందన్నారు.. పార్టీ కోసం పని చేసిన నేతలు.. కార్యకర్తలను ప్రభుత్వంలో భాగస్వామ్యం చేయాలని చంద్రబాబు సూచించారు. పార్టీ కోసం పని చేసినవారి జాబితా ఇప్పటికే పార్టీకి ఉంది. పార్టీ బలోపేతం కోసం పని చేసిన కార్యకర్తలకు మంచి స్థానం కల్పించే దిశగా కసరత్తు చేస్తున్నాం. సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టనున్నాం అన్నారు.. ఇక, పోలవరం, అమరావతి నిర్మాణాలపై చర్చ జరిగింది. ఈ రెండు ప్రాజెక్టులను గత ప్రభుత్వం విధ్వంసం చేసింది. నదుల అనుసంధానం ద్వారా రాష్ట్రానికి జరిగే మేలు గురించి చర్చించాం.. కేంద్రం అందించిన సాయంపై పొలిట్ బ్యూరో హర్షం వ్యక్తం చేసిందన్నారు.

**అప్పుడు హీరో అడవులని కాపాడితే ఇప్పుడు చెట్లు నరికి స్మగ్లింగ్ చేస్తున్నాడు**

మరోవైపు.. టీడీపీ హయాంలో పెండింగులో ఉన్న నీరు-చెట్టు బిల్లుల చెల్లింపులపై చర్చించామన్నారు పల్లా శ్రీనివాస్ రావు.. వైసీపీ చేసే దుష్ప్రచారాన్ని తిప్పికొట్టే అంశం మీద మాట్లాడుకున్నామని వెల్లడించారు.. ఇక, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు కాల్వ శ్రీనివాసులు మాట్లాడుతూ.. జన్మభూమి-2 త్వరలో ప్రారంభం కాబోతోందన్నారు. జన్మభూమి-2లో ప్రజల భాగస్వామ్యం.. దాతల భాగస్వామ్యాన్ని మరింత విస్తృతం చేసేలా ఉంటుంది. నామినేటెడ్ పోస్టుల్లో వడపోత జరుగుతోంది. అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం చేసేలా నామినేటెడ్ పోస్టుల్లో ప్రాధాన్యం ఉంటుందన్నారు. కూటమిగా గెలుపొందాం.. నామినేటెడ్ పోస్టుల భర్తీ విషయంలోనూ అందరి ఆమోదంతో కూర్పు చేయాల్సి ఉంటుంది. పొత్తుల వల్ల టిక్కెట్లు దక్కని వారికి.. సరైన పదవులు దక్కని సీనియర్లకు నామినేటెడ్ పదవుల భర్తీ జరగనుందన్నారు. త్వరలోనే నామినేటెడ్ పదవుల భర్తీకి సంబంధించిన తొలి జాబితా విడుదల చేస్తాం. చంద్రబాబు



నాయకత్వం.. పవన్ కళ్యాణ్ పట్టుదల అవసరమని ప్రజలు భావించారు. ప్రజారంజక పాలన సాగిస్తూ.. పార్టీని ప్రభుత్వానికి అనుసంధానం చేసేలా ప్రణాళికలు ఏర్పాటు చేసుకుంటాం. తొలి ఐదు సంతకాలతో చంద్రబాబు ప్రజల్లో గొప్ప నమ్మకాన్ని కల్పించగలిగారని పేర్కొన్నారు టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు కాల్వ శ్రీనివాసులు.

# కాంగ్రెస్ ఎంపీలపై నిఘా..

### మొదటి పేజి తరువాయి

రాహుల్ గాంధీ ఆదేశాలతో ఈ మేరకు చర్యలు తీసుకున్నారట. ఎంపీల పనితీరుపై నిఘా కోసం ఓ కమిటీని ఏర్పాటుచేశారనే చర్చ జరుగుతోంది. తాను ప్రతిపక్ష నేతగా ఉన్నప్పటికీ.. లోక్‌సభ ఏదైనా అంశంపై ఏకపక్షంగా మాట్లాడనని, సభ్యులందరికీ సమాన అవకాశాలు కల్పిస్తానని రాహుల్ గతంలోనే ఎంపీల సమావేశంలో పేర్కొన్నారు. ఈకొత్త విధానాన్ని ఇప్పటికే అమలులో పెట్టారు. బడ్జెట్‌పై చర్చ సందర్భంగా పార్టీకి కేటాయించిన సమయాన్ని రాష్ట్రాలవారీ విభజించి ఎక్కువమంది ఎంపీలు మాట్లాడే అవకాశం కల్పించారు. రాహుల్ ఆదేశాలతో ఏర్పాటైన కమిటీ కాంగ్రెస్ ఎంపీల కదలికలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తుంది. ఒక్కో ఎంపీ పార్లమెంట్‌లో ఎంత యాక్టివ్‌గా ఉంటున్నారు.. చర్చల్లో ఏ మేరకు భాగస్వామ్యం అవుతున్నారు. సభ్యుడి హాజరుశాతాన్ని ఈ కమిటీ పర్యవేక్షిస్తుంది.

**గర్ల్ ఫ్రెండ్ కోసం.. ఓ టీనేజర్ ఘనకార్యం**

ర్యాంకుల కేటాయింపు..

లోక్‌సభలో కాంగ్రెస్ ఎంపీల పనితీరును పర్యవేక్షించే కమిటీ ఎప్పటికప్పుడు రాహుల్ గాంధీతో పాటు అధిష్టానానికి నివేదిక ఇస్తుంది. ప్రజాప్రయోజనాలకు సంబంధించి ఎన్ని అంశాలను ప్రస్తావించారు. ఎన్ని నోటీసులు ఇచ్చారు. క్వశ్చన్ అవర్‌లో ఎన్ని ప్రశ్నలు అడుగుతున్నారు. జీరో అవర్‌లో ఎలాంటి అంశాలు,



సమస్యలు లేవనెత్తుతున్నారనేదాని ఆధారంగా నివేదిక తయారుచేస్తారు. సభలో మాట్లాడేందుకు పార్టీ సమయం ఇచ్చినప్పుడు ఎలాంటి సంసిద్ధతతో వెళ్లి మాట్లాడుతున్నారనే అంశాల ఆధారంగా పర్యవేక్షణ కమిటీ ఎంపీల పనితీరును అంచనా వేస్తుంది. అలాగే ఎంపీలకు ర్యాంకులను కేటాయించనున్నారు.

**తమ్ముడు నేటి నుంచి.. అన్నయ్య రేపటి నుంచి..**

పెరిగిన బలం..

లోక్‌సభలో 2019తో పోలిస్తే ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎంపీల సంఖ్య గణనీయంగా పెరిగింది. 99 మంది ఆ పార్టీ ఎంపీలు గెలుపొందారు. దీంతో ఆపార్టీలో నూతన ఉత్సాహం నెలకొంది. పదేళ్ల తర్వాత కాంగ్రెస్ అధికారికంగా ప్రతిపక్ష హోదా దక్కించుకుంది. దీంతో రాహుల్ గాంధీని లోక్‌సభలో ప్రతిపక్ష నేతగా ఎన్నుకోవడంతో ఆయన ఆ బాధ్యతలను సమర్థంగా నిర్వహించడంపై దృష్టిపెట్టారు. రాహుల్ వచ్చే నెల మొదటివారంలో అమెరికా పర్యటనకు వెళ్లనున్నారు. వారం రోజుల పాటు కాలిఫోర్నియా, చికాగోలో పర్యటించి వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటారు. రాహుల్ వాషింగ్టన్‌లో కూడా పర్యటించే అవకాశం ఉంది. అమెరికాలోని ప్రవాస భారతీయులతో పాటు యూనివర్సిటీ విద్యార్థులతో రాహుల్ గాంధీ సమావేశం కానున్నారు.

## రూ.500కే సిలిండర్ అందుతోంది.

### మొదటి పేజి తరువాయి

రాయితీ సిలిండర్లు అందుతున్నాయి. అంతేకాకుండా ప్రభుత్వం మరో నిర్ణయం కూడా తీసుకుంది. రాయితీ సొమ్మును లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో వేయాలంటే కనీసం నాలుగు రోజుల సమయం పడుతోంది. అయితే రెండురోజుల్లోగా వీరి ఖాతాల్లో సొమ్ము జమ చేయాలనే నిర్ణయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్నారు. అధికారులకు ఆదేశాలు కూడా జారీచేశారు.

కేంద్ర మంత్రికి వివరాలందజేసిన కమిషనర్

తాము తీసుకున్న నిర్ణయాన్ని తెలంగాణ పౌరసరఫరాల శాఖ కమిషనర్ డీఎస్ చౌహాన్ కేంద్ర పెట్రోలియం మంత్రి హర్దీప్ సింగ్ పూరీని కలిసి తెలియజేశారు. తమ రాష్ట్రం చెల్లించే రాయితీ సొమ్మును వినియోగదారుల ఖాతాల్లో రెండురోజుల్లోపల జమచేయాలని కోరారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారాన్ని చేపట్టడంలో ఆరు గ్యారంటీలు కీలక పాత్ర పోషించాయి. ప్రతి నెలా మహిళలకు రూ.2వేల ఆర్థిక సాయం, రూ.500 సిలిండర్, రైతు భరోసా కింద రూ.15వేలు, ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, ఇందిరమ్మ ఇళ్లు, విద్యార్థులకు రూ.5 లక్షల విద్యాభరోసా కార్డు, నెలకు రూ.4వేల చొప్పున చేయూత పింఛన్లు ఆ పార్టీకి అధికారాన్ని కట్టబెట్టాయి.

## ఆమె బృందం మొత్తం కట్టుబట్టలతో దేశాన్ని విడిచి వచ్చేసింది.

### మొదటి పేజి తరువాయి



అవామీ లీగ్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా బంగ్లాదేశ్‌లో హింసాత్మక తిరుగుబాటుతో షేక్ హసీనా ప్రభుత్వం కుప్పకూలింది. నిరసనకారులు హసీనా భవనానికి సమీపిస్తున్నారని తెలియగానే.. ఆమె బృందం మొత్తం కట్టుబట్టలతో దేశాన్ని విడిచి వచ్చేసింది. నిరసనకారులు సమీపిస్తుండటంతో కనీసం దుస్తులు ఇతర వ్యక్తిగత వస్తువులు సైతం తెచ్చుకునే పరిస్థితి లేకపోయిందని సన్నిహితులు వాపోయారు. ప్రాణాలతో బయటపడటం ముఖ్యమని వారంతా హసీనా తో కలిసి సీ-130 జే విమానంలో భారత్‌కు వచ్చేశారు. భారత్‌కి వచ్చాక ఆఫీసర్లు నిత్యావసరాల కొనుగోలులో వారికి సాయం చేసినట్లు తెలుస్తోంది. హసీనా బృందంతో జాతీయ భద్రతా సలహాదారుడు అజిత్ ధోబాల్ వారితో నిరంతరం సంప్రదింపుల్లో ఉన్నారు.

ఇంకా కోలుకోని హసీనా..

బంగ్లాదేశ్‌లో అనూహ్య పరిణామాలు తాను ఊహించలేదని మాజీ ప్రధాని షేక్ హసీనా తన సన్నిహితుల వద్ద అన్నారట. ఆ భయంకర అనుభవాల నుంచి ఇంకా తాను కోలుకోలేనట్లు చెప్పారట. బంగ్లాదేశ్ సైన్యం.. హసీనా రాజీనామా చేసేందుకు 45 నిమిషాల టైం మాత్రమే ఇచ్చింది. ఇచ్చిన సమయం కంటే ముందుగానే ఆమె తన రాజీనామాను అధ్యక్షుడు మహ్మద్ షహబుద్దీన్‌కు అందించారు. అనంతరం హుటాహుటిన భారత్‌కు బయల్దేరారు.

హిండన్ ఎయిర్‌బేస్‌లో షాపింగ్..

బట్టలు కూడా తీసుకురాకపోవడంతో హసీనా తన సోదరి రిహన్నాతో కలిసి ఘజియాబాద్లోని హిండన్ ఎయిర్ బేస్ షాపింగ్ కాంప్లెక్స్‌కు వచ్చారు. వారిరువురు తమకు అవసరమైన దుస్తులు ఇతర నిత్యావసర వస్తువులు కొనుగోలు చేశారు. ఒక్కరోజే ఆమె రూ.30 వేల షాపింగ్ చేసినట్లు తెలుస్తోంది. ఆ నగదుని భారతీయ కరెన్సీలో చెల్లించారని జాతీయ మీడియాలో కథనాలు వచ్చాయి. అయితే వారు షాపింగ్ చేసిన విషయాన్ని అధికారులు నిర్ధారించలేదు. హసీనా ప్రస్తుతం హిండన్ ఎయిర్ బేస్‌లోని ఓ ఇంట్లో ఉంటున్నారు. ఆమెను త్వరలో మరో ప్రదేశానికి తరలించనున్నట్లు తెలుస్తోంది.

## అటవీ సంరక్షణపై పవన్ చర్చ..



అమరావతి : ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ బెంగళూరు పర్యటనలో బిజీగా ఉన్నారు. కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధ రామయ్యతో సమావేశం అయ్యారు. అనంతరం మీడియాతో పవన్ మాట్లాడారు. ఈ సందర్భంగా అడవుల పరిరక్షణలో భాగంగా సినిమా హీరోల గురించి ఆసక్తికరంగా స్పందించారు. 40 సంవత్సరాల క్రితం సినిమాల్లో హీరో అడవులను కాపాడే వాడని, కానీ ఇప్పుడు హీరో అడవుల్లో చెట్లను నరికి స్మగ్లింగ్ చేస్తున్నాడని వ్యాఖ్యానించారు. ఇది ప్రస్తుతం సినిమా పరిస్థితి అని పవన్ అభివర్ణించారు.

వ్యక్తిగతంగా విమర్శించలేదు..

అయితే, పవన్ వ్యాఖ్యలపై నాదెండ్ల మనోహర్ స్పందించారు. "పవన్ కళ్యాణ్ వ్యక్తిగతంగా ఎవరిని విమర్శించరు. పర్యావరణాన్ని కాపాడాలి, మొక్కలు పెంచాలనే ప్రత్యేక కార్యాచరణతోనే అటవీ పర్యావరణ శాఖ మంత్రిగా పవన్ కళ్యాణ్ చర్యలు తీసుకుంటున్నారు" అని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. పవన్ చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. మెగా కుటుంబానికి చెందిన ఓ నటుడి గురించి ఆయన ఈ వ్యాఖ్యలు చేశారని నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. కాగా, ఇవాళ (గురువారం) బెంగళూరు నగరంలో కర్ణాటక రాష్ట్ర అటవీ శాఖ మంత్రి ఈశ్వర్ బి ఖండ్రేతో పవన్ కల్యాణ్ భేటీ అయ్యారు. కర్ణాటక ప్రభుత్వంతో వన్య ప్రాణి, అటవీ సంరక్షణ అంశాలపై చర్చించేందుకు పవన్ కర్ణాటక వెళ్లారు. కర్ణాటక ప్రభుత్వ ప్రతినిధులు ఆయనకు సాదర స్వాగతం పలికారు. ఆ రాష్ట్ర బయో ఎనర్జీ డెవలప్మెంట్ బోర్డు ఛైర్మన్ సుధీంద్ర, బోర్డు సలహాదారు భరత్ సుబ్రహ్మణ్యం, తదితరులు ఆహ్వానం పలికారు. ఇక పర్యటనలో భాగంగా కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధ రామయ్యతో కూడా పవన్ కల్యాణ్ భేటీ అయ్యారు.

పవన్ కర్ణాటక ఎందుకు వెళ్లారంటే..?

అయితే, ఆంధ్రప్రదేశ్‌లోని చిత్తూరు జిల్లా పరిధిలో, పార్వతీపురం ప్రాంతంలో ఏనుగులు ఊళ్ల మీదకు వచ్చి పంటలు నాశనం చేస్తున్నాయి. అంతేకాదు ప్రాణ హాని కూడా కలిగిస్తున్నాయి. ఇలా వచ్చే ఏనుగులను తిరిగి అడవిలోకి తరిమేందుకు కుంకీ ఏనుగులు అవసరమవుతాయి. కుంకీ ఏనుగులు కర్ణాటక దగ్గర ఉండటంతో కొన్ని కుంకీ ఏనుగులు ఏపీకి ఇచ్చేలా కర్ణాటక అటవీ శాఖతో చర్చలు జరిపేందుకు పవన్ కర్ణాటక వెళ్లారు. ఇందులో భాగంగా కర్ణాటక రాష్ట్ర అటవీ శాఖ మంత్రి ఈశ్వర్ బి. ఖండ్రేతో చర్చలు జరిపారు.

## కేసీఆర్ ప్రభుత్వ డిజైన్ లోపం వల్లే సుంకిశాల కూలింది

హైదరాబాద్: జీహెచ్ఎంసీ పరిధిలో ప్రజలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని ఎస్పీడీసీఎల్ అధికారులకు తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అదేశించారు. వర్షాకాలం సీజన్‌ను దృష్టిలో పెట్టుకుని అధికారులను అప్రమత్తం చేశామని తెలిపారు. గురువారం నాడు సచివాలయంలో మంత్రి భట్టివిక్రమార్క మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. వర్షాల నేపథ్యంలో తీసుకోవాల్సిన చర్యలపై సంబంధింత అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. అంతర్జాతీయ పెట్టుబడులను దృష్టిలో పెట్టుకుని విద్యుత్ సరఫరాపై దిశానిర్దేశం చేశారు. ఎస్పీడీసీఎల్‌లో అంతర్గత బదిలీలు, ప్రమోషన్లపై కూడా ఆదేశాలు జారీ చేశామని అన్నారు. విద్యుత్ సరఫరాకు ఏదైనా ఇబ్బంది అయితే 1912 టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు. ప్రజల కోసమే నిరంతరం ఎస్పీడీసీఎల్ పనిచేస్తోందని మర్చిపోవద్దని అన్నారు. సుంకిశాలపై వార్తల్లో తప్పుడు ప్రచారం జరుగుతోందని చెప్పారు. మేడిగడ్డ గోదావరి నదిపై మాత్రమే కాదని, కృష్ణానదిని కూడా బీఆర్ఎస్ ప్రభుత్వం వదిలిపెట్టలేదని చెప్పారు. సుంకిశాలను బీఆర్ఎస్ నిర్మించిందని చెప్పారు. డిజైన్ లోపం వల్ల సుంకిశాల కూలిందని...దీన్ని కాంగ్రెస్ ప్రభుత్వంపై రుద్దే ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు. సుంకిశాల కట్టింది తాము కాదని గత ప్రభుత్వం కట్టిందేనని స్పష్టం చేశారు. గోదావరి మేడిగడ్డతో పాటు సుంకిశాల పాపం కేసీఆర్ ప్రభుత్వానిదేనని తేల్చిచెప్పారు.

జనం రిపోర్టర్



# నూతన భవనం నుండి తహసిల్దార్ కార్యకలాపాలు.....

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష......



రామగుండం **ఆగస్టు 08 జనం రిపోర్టర్ :** పెద్దపల్లి తహసిల్దార్ కార్యాలయ కార్యకలాపాలు ఇకనుంచి నూతన భవనంలో కొనసాగుతాయని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి రైల్వే స్టేషన్ సమీపంలోని తహసిల్దార్ కార్యాలయ ప్రాంగణంలో ఉన్న నూతన భవనాన్ని కలెక్టర్ ప్రారంభించి, తహసిల్దార్ కార్యాలయాన్ని ఆ నూతన భవనంలోకి తరలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ప్రజల సౌకర్యార్థం తహసిల్దార్ కార్యాలయాన్ని నూతన భవనంలోకి మార్చడం జరిగిందని, ఇక నుంచి తహసిల్దార్, జాయిన్ సబ్ రిజిస్టర్ సేవలు నూతన భవనం నుంచి ప్రజలకు అందుబాటులో ఉంటాయని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, పెద్దపల్లి తహసిల్దార్ రాజ్ కుమార్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నామినేటెడ్ రేస్ లో పోలవరం నియోజకవర్గ వాణిజ్య విభాగా అధ్యక్షులు గుబ్బ రాంబాబు



పోలవరం **ఆగస్టు 08 జనం రిపోర్టర్ :** ఏలూరు జిల్లా పోలవరం నియోజకవర్గం%బాచీణ% పేటకు చెందిన గుబ్బ రాంబాబు పోలవరం నియోజకవర్గం వాణిజ్య విభాగ అధ్యక్షులుగా ఎన్నో సేవలు అందించారు. నియోజకవర్గంలో 1994 నుండి 2004 వరకు గ్రామ సెక్రెటరీగా పనిచేశారు. 2004 నుండి 2009 వరకు నందమూరి యువసేన అధ్యక్షులుగా 2009 నుండి 2012 వరకు గ్రామ సెక్రటరీగా సేవలందించారు. 2014 నుండి 2019 వరకు పోలవరం మండల కమిటీ కార్మిక శాఖ అధ్యక్షులుగా పనిచేశారు. 2018 నుండి 2022 వరకు జిల్లా ఆర్యవైశ్య ఆర్గనైజర్ గా పనిచేశారు. 2022నుండి 2024 వరకు వాణిజ్య విభాగ అధ్యక్షులుగా పోలవరం నియోజకవర్గం లో పనిచేశారు పోలవరం నియోజకవర్గం టిడిపి కన్వీనర్ బొరగాం శ్రీనివాస్ కి అత్యంత ఆప్తుడుగా పేరు తెచ్చుకున్నాడు. పార్టీకి కష్టకాలంలో తన వంతుగా సేవలు అందించారు. పార్టీ గుర్తించి నామినేటెడ్ పదవి ఇవ్వాలని నియోజకవర్గ ప్రజలు కోరుకుంటున్నారు. తెలుగుదేశం పార్టీ సీనియర్లలో ఒకరిగా నియోజకవర్గంలో కష్టపడి పనిచేసి ఉన్న వ్యక్తి గుబ్బా రాంబాబు పార్టీ గుర్తించి సమూచిత స్థానం కల్పించాలని పలువురు కోరుకుంటున్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో బొరగాం శ్రీనువాస్ ఆశీస్సులతో. ఆయన ప్రయాణం ప్రజలతో మమేకమై ఉన్నటువంటి వ్యక్తి గుబ్బ రాంబాబు. నియోజకవర్గంలో తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకున్న వ్యక్తి గా పార్టీకి కట్టుబడి ఎన్నో కష్టాలు అనుభవించి అవమానాలు భరించి 2024లో ఎలక్షన్లో చంద్రబాబు నాయుడు సీఎం అవ్వాలని తపించినటువంటి వ్యక్తి గా నమ్మకాన్ని నిలబెట్టుకున్నాడు. మంచి స్థానంలో ఉండాలని మనస్ఫూర్తిగా పోలవరం నియోజకవర్గం ప్రజానీకం



# టీ .నర్సాపురం మండలం లో క్రియాశీలక సభ్యత్వం1800 వందలు పైగా నమోదయ్యాయి



టి. నరసాపురం **ఆగస్టు 08 జనం రిపోర్టర్ :** ఏలూరు జిల్లా టీ .నర్సాపురం మండలం లో దాదాపు 15 పంచాయతీలు లో క్రియాశీలక సభ్యత్వాలు 2022 సంవత్సరంలో 500 ఉండేవి 2024నాటికి 1300 కొత్త సభ్యత్వ నమోదయాయని మండల అధ్యక్షులు కడప నాగరాజు అన్నారు.మొత్తం కలిపి 1800 చేరాయని ఆయన అన్నారు. అలాగే జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ముందుగా నా జనశ్రేణుల కుటుంబాలకు అండగా ఉండాలన్న ఉద్దేశంతో గత 4 సంవత్సరాల క్రితం క్రియాశీలక సభ్యత్వం అనే మహోన్నతమైన కార్యక్రమాన్ని ప్రారంభించారు. క్రియాశీలక సభ్యత్వం నమోదు కార్యక్రమం ఒక మహా యజ్ఞంగా ఉందని ఆయన అన్నారు. పోలవరం నియోజకవర్గాలలో జనసైనికులు వీర మహిళలు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగస్వాములై ఉన్నారని ఆయన అన్నారు. అలాగే పవన్ కళ్యాణ్ అడుగుజాడల్లో నడుస్తూ చిర్రి బాలరాజు వెంటే మేము అందరం కూడా పార్టీ బలోపేతానికి కృషిచేసి రానున్న 2025 సంవత్సరంలో టీ. నర్సాపురం మండలం నుండి దాదాపు 5000 సభ్యత్వాలు నమోదు దిశగా ప్రయాణం చేస్తామని ఆయన అన్నారు.కుటుంబంలో ఒక భరోసాని కల్పిస్తూ ఒక సంకల్పాన్ని ముందుకు తీసుకొచ్చిన వ్యక్తి పవన్ కళ్యాణ్ అని ఆయన కొనియాడారు మండలంలో రానున్న సార్వత్రిక ఎన్నికల్లో 15 పంచాయతీల్లోనూ జనసేన జెండా ఎగరవేస్తామని ఆయన పిలుపునిచ్చారు. మండలంలో ఉన్నటువంటి ఏ సమస్యనైనా ఎమ్మెల్యే బాలరాజు దృష్టికి తీసుకెళ్లినా వెంటనే పరిష్కరించే దిశగా అడుగులు వేస్తామని ఆయన అన్నారు. రోడ్లు,మంచినీటి , డ్రైనేజీ, కరెంటు సమస్యలను పరిష్కరిస్తామని ఆయన అన్నారు.

# 4వ వార్డు సమస్యలు పరిష్కరించండి: డివైఎఫ్ఐ



అమరచింత (వనపర్తి జిల్లా) **ఆగస్టు 08 జనం రిపోర్టర్ :** అమరచింత మునిసిపాలిటీ కేంద్రంలోని నాలుగో వార్డులో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డివైఎఫ్ఐ ఏరియా అధ్యక్షులు వినోద్ డిమాండ్ చేశారు. గురువారం డివైఎఫ్ఐ సిపిఎం ఆధ్వర్యంలో కమిషనర్ నూరుల్ నజీబ్ కు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల నాయకులు ఎస్అజయ్ మాట్లాడుతూ కాలనీలో పురాతన ఇనుప కరెంటు స్తంభాలు కూలిపోయేందుకు ఉన్నాయని వాటిని వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. మహిళల ఆత్మగౌరవం దెబ్బతీసేలా బహిర్భూమికి వెళ్తున్నారని వెంటనే మహిళలకు సామూహిక మరుగుదొడ్లు నిర్మించాలని కోరారు. కాలనీలో మట్టి మిద్దెలు కూలిపోవడానికి సిద్ధంగా ఉన్నాయని. ప్రస్తుత వర్షాల నేపథ్యంలో కూలిపోయే అవకాశం ఉన్నందున మున్సిపల్ అధికారులు వాటిని తొలగించాలని సూచించారు పట్టణ ప్రగతి పార్కు పేరుకే ఉన్నదని పార్కులో ముళ్ళకంపలు చెత్తాచెదారంతో దుర్వాసన వెదజల్లుతున్నదని చెట్ల పెంపకం చేపట్టాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ కమ్యూనిటీ భవనంను అధికారులు అధికారికంగా ప్రారంభించి చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మాణానికి నిధులను కేటాయించాలని. కాలనీలో దోమల బెడద తో ప్రజలు రోగాల పాలవుతున్నారని తక్షణమే పాగింగ్ చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. డ్రైనేజీలు సిసి రోడ్లు నిర్మించాలని కాల్వల పూడికతీత తీయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు ఎస్ ఈ శ్యాంసుందర్ నెపోల్ జాన్ ఆదర్శ్ రవి రాజు చిన్న రాజరత్నం అరుణ్ నిశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన వేడుకకు హాజరయ్యి వధూవరులకు శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి వర్యులు డాక్టర్ ఏ చంద్రశేఖర్..!!



వికారాబాద్ జిల్లా **ఆగస్టు 08 జనం రిపోర్టర్ :** వికారాబాద్ పట్టణ పరిధిలోనిలోని కొండ బాలక్రిష్ణా రెడ్డి పంక్షన్ హాల్ లో కోడి లక్ష్మణ్ కుమారుడు భరత్ కుమార్ -స్వప్న గార్ల వివాహం ఘనంగా జరిగింది ఈ వివాహ వేడుకకు మాజీ మంత్రి డాక్టర్ ఏ చంద్రశేఖర్ హాజరై నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో గుడిసె లక్ష్మణ్ , శివప్రసాద్ , సురేష్ తదితరులు ఉన్నారు.

# తాసిల్దార్ ను సన్మానించిన వైసిపి నాయకులు



వి ఆర్ పురం, **ఆగస్టు 08 జనం రిపోర్టర్ :** వి ఆర్ ఫ్రం మండలంలో తాసిల్దారుగా విధులు నిర్వర్తిస్తున్న సయ్యద్ మౌలానా పాజీలను గురువారం తాసిల్దార్ కార్యాలయంలో వైసీపీ మండల నాయకులు శాలువాలు తో సన్మానించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అతి తక్కువ కాలంలో మండల భౌగోళిక స్థితిగతులు అర్థం చేసుకొని విపత్తుగా భావించే వరదలను సమర్థవంతంగా ఎదుర్కొన్న అధికారిగా ఆయన కొనియాడారు. సాధారణ ఎన్నికల్లో సైతం ఆయన తనదైన శైలిలో సమస్య ఆత్మక ప్రాంతాల్లో సైతం విధివిధిగా పర్యటిస్తూ పోలింగ్ స్టేషన్లకు కావలసిన ఈ ఏర్పాట్లు చేస్తూ ప్రశాంత వాతావరణం లో ఎన్నికలు జరిగేలా అధికారులను ప్రజాప్రతినిధులను సమన్వయం చేస్తూ ఎటువంటి ఘటనలు చోటు చేసుకోకుండా ఎన్నికలు నిర్వహించారని అన్నారు. అతి తక్కువ కాలంలోనే ఇక్కడే ప్రజల మన్ననలు పొందిన అధికారిగా ఎప్పటికీ గుర్తుండిపోతారని వారన్నారు ఈ కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షులు మాదిరెడ్డి సత్యనారాయణ, సీనియర్ నాయకులు మాచర్ల గంగయ్య, పెద్దమట్టపల్లి సర్పంచ్ పిట్ట రామారావు, బొడ్డు సత్యనారాయణ, చిక్కాల బాలు, మోడం నరేష్, కోటం జయరాజు తదితరులు పాల్గొన్నారు

# గ్రామసభలో మాట్లాడుతున్న గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి



ఎటపాక **ఆగస్టు 08 జనం రిపోర్టర్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం గుండాల సచివాలయంలో స్థానిక సర్పంచ్ మరియు, పురుషోత్తపట్నం సర్పంచ్ ఆధ్వర్యంలో ముందస్తు ఫ్లడ్ మీటింగ్ మరియు పారిశుద్ధ్యం అనే అంశాల మీద స్థానిక ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలో విపరీతంగా కురుస్తున్న వర్షాల కారణంగా, వాగులు, వంకలు, కాలువలు, చెరువులు, అలుగులు, బాగా పొంగిపొర్లుతున్నాయి కావున ప్రజల అటువైపునకు వెళ్లకూడదని మరియు గోదావరి కూడా మళ్లీ పెరిగే అవకాశాలు ఉన్నాయి కావున వరద ముంపునకు గురయ్యేటువంటి కుటుంబాలు ఏవైతే ఉన్నాయో వారందరూ కూడా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అంతేకాకుండా వర్షాకాలంలో ఇంట్లో మన పరిసరాలలో వర్షపు నీటిని నిల్వ ఉంచకుండా చూడాలని, ఒకవేళ ఉన్నట్లయితే, ఆ నిల్వ ఉన్న నీటిలో చిన్న పురుగులుగా తయారై, తద్వారా దోమలుగా తయారయ్యే ప్రమాదం ఉంటుందని సూచించారు. అంతేకాకుండా వర్షాల కారణంగా ఆస్తమానం తడవడం వలన విష జ్వరాలు కూడా వచ్చే అవకాశాలు ఉన్నాయి కావున జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. మరియు ఇళ్లలో దోమల బారి నుండి కాపాడుకొనుటకు దోమతెరలు ఉపయోగించాలని సూచించారు. మరియు సచివాలయ అధికారులకు ఎప్పటికప్పుడు డ్రైనేజీలను శుభ్రం చేసుకుంటూ బ్లీచింగ్ చల్లాలని మరియు మెడికల్ సిబ్బంది ఎప్పటికప్పుడు మెడికల్ క్యాంపులు కండక్ట్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి గుండాల సర్పంచ్ గుండి సీతా లక్ష్మి, పురుషోత్తపట్నం సర్పంచ్, బుద్ధా ఆదినారాయణ, వార్డు మెంబర్స్, పంచాయతీ సెక్రెటరీ నాగేశ్వరరావు, మరియు సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

# నార్పల కస్తూరిబాయ్ విద్యా కమిటీ, చైర్మన్ త్రివేణి, ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు

## టిడిపి మద్దతు దారుల



నార్పల, **ఆగస్టు 08 జనం రిపోర్టర్ :** ఆకుల విజయ్ కుమార్ (బాబు)గారిని పూలమాల వేసి ధన్యవాదములు తెలిపిన నూతన కస్తూరిభా స్కూల్ చైర్మన్ నార్పల కస్తూరిభా గాంధీ స్కూల్ విద్యాకమిటీ చైర్మన్ గా తెలుగుదేశం పార్టీ మద్దతురాలు గూగూడు గ్రామానికి చెందిన త్రివేణి గారిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఇందుకు సహకరించిన నార్పల మండల తెలుగుదేశం పార్టీ నాయకులు ఆకుల విజయ్ కుమార్ (బాబు) పూలమాలవేసి సత్కరించారు,,ఆకుల అనిల్ ఆకుల తేజ , వార్డు నెంబర్ కొత్త మిద్దె నాగభూషణం ఆర్ఎంపీ డాక్టర్ ఇస్మాయిల్ పవన్ కుమార్ పండు లోకేష్ , ప్రదీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# ఈ క్రాప్ పంట నమోదు ప్రక్రియ తనిఖీ చేసిన వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ



నార్పల **ఆగస్టు 08 జనం రిపోర్టర్ :** మండలంలోని బొందల వాడ మరియు బండ్లపల్లి గ్రామములో జిల్లా వ్యవసాయ అధికారి అనంతపురం వారు శ్రీమతి ఉమా మహేశ్వరమ్మ ఈ పంట నమోదు ప్రక్రియను తనిఖీ చేయడం జరిగినది మరియు పంటలు పండించిన రైతులతో పంటస్థితి గతులను మరియు ప్రత్యామ్నాయ పంటల గురించి చర్చించడం జరిగినది ఖరీఫ్ 2024 కాలానికి సంబంధించి వ్యవసాయ మరియు ఉద్యాన పంటలు వేసిన ప్రతి రైతు కచ్చితంగా పంట నమోదు చేసుకునే వలనని రైతులకు సూచించడం జరిగినది అలాగే రైతు సేవ కేంద్రాల వారికి పంటవేసిన ప్రతి రైతుకు ఈక్రాప్ పంటమీద అవగాహన నిర్వహించవలన్నీ కోరడమైనది. మొత్తం నార్పల మండలంలో ఖరీఫ్ 2024 కాలానికి సంబంధించి వ్యవసాయ పంటలు సరాసరి మొత్తము 15382 ఎకరాలు సాగు చేస్తారు ఖరీఫ్ 2024 కాలానికి ఇప్పటివరకు వ్యవసాయ పంటలు 3525 ఎకరాలు సాగు చేయడం జరిగినది ఇందులో వేరుశనగ పంట 2250 ఎకరాలు, కంది పంట 545 ఎకరాలు, మొక్కజొన్న పంట 680 ఎకరాలు మరియు మిగతా వ్యవసాయ పంటలు 50 ఎకరాల వరకు సాగు చేయడం జరిగినది ఈ పంట నమోదు చేసుకోవడం వల్ల ఏదేని ప్రకృతి విపత్తులు జరిగినప్పుడు పంటలు దెబ్బతిన్న యెడల ప్రభుత్వం మంజూరు చేయు పెట్టుబడి రాయితీ, పంటల బీమా సొమ్ము మరియు పంట మీద తీసుకున్న రుణాల మీద వడ్డీ మాఫీ రావడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి చన్న వీర స్వామి , వ్యవసాయ విస్తరణ అధికారి రాము , బొందల వాడ మరియు బండపల్లి గ్రామ వ్యవసాయ అధికారులు, గ్రామ రెవెన్యూ అధికారులు మరియు రైతులు పాల్గొనడం జరిగినది. సి. చన్న వీరస్వామి మండల వ్యవసాయ అధికారి నార్పల మండలం అనంతపురం జిల్లా.



# యల్లనూరు లో 6పాఠశాలలు ఏకగ్రీవం



నార్పల, **ఆగస్టు 08 జనం రిపోర్టర్ :** సింగనమల యల్లనూరు, గ్రామంలోని ఆరు ప్రభుత్వ పాఠశాలల్లో గురువారం జరిగిన ఎస్.ఎం.సి ఎన్నికలలో అన్ని పాఠశాలలో టిడిపి మద్దతుదారులు గెలుపొందారు. మండల కన్వీనర్ దొడ్లో రామాంజనేయులు, బీసీ సెల్ జిల్లా కార్యదర్శి దొడ్లో హనుమంతు ఆధ్వర్యంలో ఈ ఎన్నికలలో టిడిపి మద్దతుదారులు చైర్మన్ పదవులను కైవసం చేసుకున్నారు. ఇందులో జిల్లా పరిషత్ పాఠశాలలో దొడ్లో ఆనందు, ఉర్దూ పాఠశాలలో దాదాభాష పేట ప్రాథమిక పాఠశాలలో భాను బీసీ కాలనీ ప్రాథమిక పాఠశాలలో రమేష్ కస్తూరిబా పాఠశాలలో సుజాత చైర్మన్ గా ఎన్నుకోవడం రిగింది. వీరి ఎన్నికకు గ్రామ వైస్ సర్పంచ్ సూర్యనారాయణ, అన్సార్ భాష, బాబయ్య, ఓబులేసు, మరియు బూత్ కమిటీ సభ్యులు కృషి చేశారు.

# ఇందూర్ ఫుట్ బాల్ టోర్నమెంట్ ప్రారంభించిన -అర్బన్ ఎమ్మెల్యే



నిజామాబాద్ **ఆగస్టు 08 జనం రిపోర్టర్ :** నిజామాబాద్ ఫుట్ బాల్ అకాడమీ వారు పాలిటెక్నిక్ గ్రౌండ్ లో నిర్వహించిన ఫుట్ బాల్ టోర్నమెంట్ ప్రారంభో త్సవానికి ముఖ్యఅతిథిగా అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతు ఇందూర్ (నిజామాబాదు ) జిల్లా అంటేనే జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులకు పుట్టినిల్లని జిల్లా కేంద్రంలో క్రీడాకారులకు సరైన సౌకర్యాలతో కూడిన మినీ స్టేడియం కావాలని ప్రభుత్వానికి ముఖ్యమంత్రి గారికి సిఫార్సు చేయడం జరిగిందని క్రీడాలను ప్రోత్సా హించడం వల్ల విద్యార్థులు మానసికంగా, శారీరకంగా దృడంగా ఉంటారన్నారు,రాబోయే రోజుల్లో జాతీయ, అంతర్జాతీయ, ఓలంపిక్స్ స్థాయిలో రానించి ఇందూర్ జిల్లాకు మరింత పేరు ప్రతిష్టలు తీసుకురావాలని అందుకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో 35 వ డివిజన్ కార్పొరేటర్ ఎర్రం సుదీర్,బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు నాగోళ్ళ లక్ష్మినారాయణ గారు ఫుట్బాల్ అసోసియేషన్ సంజయ్, బీజేపీ నాయకులు ఆనంద్,పవన్ ముందడ, తదితరులు పాల్గొన్నారు.

# "స్వచ్ఛదనం- పచ్చదనం" కార్యక్రమంలో భాగంగా స్వశక్తి సంఘాల మహిళా గ్రూప్ సభ్యుల తోటి సమావేశం....

## ఈకార్యక్రమంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అవగాహన కార్యక్రమం చేపట్టిన కార్పొరేటర్ దొంత శ్రీనివాస్,డివిజన్ ఇంచార్జ్ బాబు...



రామగుండం**ఆగస్టు 08 జనం రిపోర్టర్ :** రామగుండం:ఆగస్టు 08.గురువారం జరిగిన కార్యక్రమంలో రామగుండం మున్సిపల్ పరిధి స్థానిక 33వ. డివిజన్ లో తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్, పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, రామగుండం మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్, మేయర్ అనిల్ కుమార్ లు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వారం రోజులు స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం "స్వచ్ఛతనం- పచ్చదనం" కార్యక్రమంలో డివిజన్ ప్రజలకు, స్వశక్తి మహిళ గ్రూప్ సభ్యులకు కార్పొరేటర్ దొంత శ్రీనివాస్ డివిజన్ ఇంచార్జ్ బాబు తో కలసి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏఎన్ఎం విజయ స్వర్ణ, ఆర్పీలు రాజకుమారి, విజయ, సంస్కృత, అంగన్వాడీ టీచర్లు, భాగ్యలక్ష్మి, నిర్మల, శ్రీలత, శ్రీ మాల, మున్సిపల్ సిబ్బందితో ప్రజలకు అవగాహన కల్పించడంతోపాటు సూచనలు చేయడం జరిగింది..ఈ సందర్భంగా కార్పొరేటర్ దొంత శ్రీనివాస్ మాట్లాడుతూ, రామగుండం మున్సిపల్ పరిధిలో 33వ. డివిజన్ అన్ని డివిజన్ల కంటే ఆలోచన డివిజన్ గా తీర్చిదిద్దడం కోసం డివిజన్ ప్రజలందరూ సహకరించి, భాగస్వాములై ప్రతి ఒక్కరు స్వచ్ఛ కార్యక్రమం చేపట్టాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. అలాగే ఈ కార్యక్రమంలో స్వశక్తి సంఘాల మహిళ గ్రూప్ సభ్యుల తోటి సమావేశం ఏర్పాటు చేసి వారికి అవగాహన తోపాటు పలు సూచనలు చేయడం జరిగింది. ప్రతి ఒక్కరూ రక్షణ సూత్రాలు పాటిస్తూ నీటి నిలువలు లేకుండా ఇంటి పరిసర ప్రాంతాల్లో మొక్కలు నాటి ,మనిషి వాయిస్ పెంచడం కోసం ఆరోగ్యవంతంగా ఉండాలంటే ఇంటి పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉంచుకోవాలని వారికి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నటువంటి డివిజన్ మహిళలకు, స్వశక్తి సంఘాల మహిళలకు, సీనియర్ సిటిజన్స్, యువకులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఈవీఎం గోడౌన్ ను సందర్శించిన కలెక్టర్



నిజామాబాద్, **ఆగస్టు 08 జనం రిపోర్టర్ :** జిల్లా కేంద్రంలోని వినాయకనగర్ లో గల ఈవీఎం గోడౌన్ ను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు గురువారం సందర్శించారు. సాధారణ ఎన్నికలు ముగిసి, నిర్ణీత గడువు పూర్తయిన నేపథ్యంలో ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఈవీఎం గోడౌన్ ను పరిశీలించారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు, అసెంబ్లీ నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారుల సమక్షంలో ఈవీఎం గోడౌన్ ను తెరిపించి, ఒక్కో సెగ్మెంట్ వారీగా బ్యాలెట్ యూనిట్ లు, ఎన్నికల సామాగ్రిని భద్రపరిచిన గదులను పరిశీలించారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల వివరాల గురించి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈవీఎంలు, బ్యాలెట్ యంత్రాల విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, ఈ.సీ ఆదేశాలకు అనుగుణంగా వ్యవహరించాలని సూచించారు. కలెక్టర్ వెంట ఆదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, నగర పాలక సంస్థ కమిషనర్ మకరంద్, ఆర్డీఓలు రాజేంద్రకుమార్, అంబదాస్ రాజేశ్వర్, రాజాగౌడ్, ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు పవన్, సాత్విక్, అగ్నిమాపక శాఖ అధికారి నర్సింగ్ రావు, సంబంధిత శాఖల అధికారులు ఉన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలి- వనమాల కృష్ణ సి పి ఐ (ఎంఎల్)మాస్ లైన్ (ప్రజాపంథా) జిల్లా కార్యదర్శి డిమాండ్



నిజామాబాద్ **ఆగస్టు 08 జనం రిపోర్టర్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శాసనసభ ఎన్నికల సందర్భంగా రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర కమిటీ సిపిఐ (ఎం ఎల్) మాస్ లైన్ ప్రజాపంథా రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నిజామాబాద్ నగరంలోని ధర్నా చౌక్ లో ప్రజా పంథా పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది అనంతరం కలెక్టరేట్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ (ఎ . ఒ)కువినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సీపీఐ (ఎం.ఎల్.) మాస్ లైన్ (ప్రజా పంథా) పార్టీ జిల్లా కార్యదర్శి వనమాల కృష్ణ మాట్లాడుతూ, రేషన్ కార్డులు, కొత్త పెన్షన్లు, ఇళ్ల స్థలాలు,తదితర అనేక సమస్యల పరిష్కారం కోసం పేద ప్రజలు సంవత్సరాల తరబడి ఎదురు చూస్తున్నారన్నారు. కెసిఆర్ నిరంకుశ పాలన వలన ప్రజలు గద్దెదించడం జరిగిందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి తన మ్యానిఫెస్టోలో ఎన్నో హామీలు ఇవ్వడం జరిగిందని, వాటన్నింటిని అమలు చేయాల్సిందిగా డిమాండ్ చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికి తెల్ల రేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇంటి స్థలం లేని వారికి ఇంటి స్థలాన్ని గృహ నిర్మాణానికి 10 లక్షల రూపాయలను ఇవ్వాల్సిందిగా డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మికులకు, ఇతర అసంఘటిత, కాంట్రాక్టు కార్మికులకు సెలవులతో కూడిన కనీస వేతనాలను అమలు చేయాల్సిందిగా డిమాండ్ చేశారు. స్కాలర్షిప్స్, ఫీజు రీయింబర్స్మెంట్ ఆరోగ్య శ్రీ బకాయిలు వెంటనే చెల్లించి విద్యార్థులకు ప్రజలకు న్యాయం చేయాల్సిందిగా డిమాండ్ చేశారు. నిరుద్యోగ ఖాళీలపై శ్వేతపత్రం ప్రకటించి, జాబ్ క్యాలెండర్ విడుదల చేయాల్సిందిగా డిమాండ్ చేశారు. ఎటువంటి ఆంక్షలు లేకుండా చేయూత పెన్షన్ల కింద 2016/- నుండి 4000/- రూపాయలకు పెంచి ఇవ్వాల్సిందిగా డిమాండ్ చేశారు. దరఖాస్తు చేసుకున్న బీడీ కార్మికులందరికీ 4000/- రూపాయలు పెన్షన్ ఇవ్వాల్సిందిగా డిమాండ్ చేశారు. సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) జిల్లా సహాయ కార్యదర్శి ఉప్పల ప్రభాకర్ మాట్లాడుతూ,రైతాంగ రుణాలను రద్దు చేసి కొత్త రుణాలు ఇచ్చి పంటల బీమా పథకం అమలు చేయాల్సిందిగా డిమాండ్ చేశారు. ధరణి సమస్యలు పరిష్కరించాలని వాస్తవ సాగుదారులందరికీ రైతు భరోసా అందించి కౌలు రైతుల గుర్తింపునకు నిర్దిష్ట చర్యలు చేపట్టాల్సిందిగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ (ప్రజా పంథా)పార్టీ రాష్ట్ర నాయకులు మిద్దె నరేందర్, పిట్ల రామకృష్ణ, నిజామాబాద్ డివిజన్ కార్యదర్శి ఎం. వెంకన్న, ఆర్మూర్ డివిజన్ కార్యదర్శి బి. దేవారం, బోధన్ డివిజన్ కార్యదర్శి డి. రాజేశ్వర్,జిల్లా నాయకులు సారా సురేష్,గంగాధర్,కే.రాజేశ్వర్ ,సాయగౌడ్, సాయి రెడ్డి, పిఓడబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి సంధ్యారాణి,మురళీ, పి.వై.ఎల్. జిల్లా ఉపాధ్యక్షులు సాయిబాబా వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నిక కు"తల్లిదండ్రులు సిద్ధంగా ఉండాలి"




వి.ఆర్.పురం ఆగస్టు 08 జనం రిపోర్టర్ : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఏస్,ఏం సి ఎన్నికలు జరుగుతాయని




విద్యార్థుల తల్లిదండ్రులు సిద్ధంగా ఉండాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాబురావు గురువారం ఒక పత్రిక ద్వారా పేర్కొన్నారు.నూతన పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్,వైస్ చైర్మన్ ,సభ్యులు ఎన్నిక 17 ఆగష్టు 2024 రోజున జరుగుతుందని ఇందులో పోటీ చేయదలిచే వారు తప్పనిసరిగా అదే అదే పాఠశాలలో విద్యను అభ్యసించే పిల్లల తల్లిదండ్రులై ఉండాలని తెలిపారు, ప్రతి తరగతి నుండి ముగ్గురు తల్లిదండ్రులను ఎంపిక చేస్తామని మొత్తం తరగతులకు గాను 24 మందిని ఎంపిక చేస్తామని వారి ఓటింగ్ పద్ధతి ద్వారా చైర్మన్,వైస్ చైర్మన్ ,సభ్యులు ను ఎన్నుకుంటామని అందులో ఎస్సీ, ఎస్టీ కి చెందిన వారు ఇద్దరు ఎంపిక చేస్తామని వారు మహిళలై ఉండాలని పేర్కొన్నారు, పోటీ పడే అభ్యర్థులు ముగ్గురు పిల్లలు కలిగిన వారు అనర్హులని తెలిపారు అందుకు ఓటర్ జాబితా పాఠశాల నోటీస్ బోర్డ్ నందు ప్రదర్శించడం జరిగిందని ఆ ఓటర్ జాబితా నందు అభ్యంతరాలను 12 ఆగష్టు 2024 తేదీలోగా తెలియజేయాలన్నారు.

## మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా ఆశీర్వదించండి



"ఆత్మకూర్ ఆగస్టు 08 జనం రిపోర్టర్ : వనపర్తి జిల్లా ఆత్మకూరు మండలం యూత్ కాంగ్రెస్ నూతన అధ్యక్షునిగా ఆత్మకూరు పట్టణ యూత్ అధ్యక్షులు గా ఆశీర్వదించాలని సంజ్ఞాపాక వంశి కోరారు. గురువారం పట్టణంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పేదింటి బిడ్డను కాంగ్రెస్ పార్టీ అభ్యున్నతి కృషి కోసం ఎంతగానో కృషి చేశానని కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేస్తానని పార్టీకి కట్టుబడి ఉంటానని మక్తల్ నియోజకవర్గ శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా అహర్నిశలు శ్రమించి వాకిటి శ్రీహరి గెలుపు కోసం శ్రమించాను. స్థానిక యువకులు జరగబోయే యూత్ కాంగ్రెస్ ఎన్నికలో నన్ను ఆశీర్వదించాలని ఆయన సందర్భంగా కోరారు.

## పారామెడికల్ కోర్సులతో ఉజ్వల భవిష్యత్తు

08 ఆర్ పి ఎల్ 01 మాట్లాడుతున్న విజ్ఞాన్ కళాశాల ప్రిన్సిపాల్ సాజిద్ పాషా



రేపల్లె ఆగస్టు 08 జనం రిపోర్టర్ : మెడికల్ రంగంలో ఆసక్తి కలిగిన యువతీ యువకులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో పట్టణములో విజ్ఞాన్ ఒకేషనల్ జూనియర్ కళాశాలను స్థాపించినట్లు ప్రిన్సిపాల్ సాజిద్ పాషా తెలిపారు. గురువారం కళాశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇంటర్మీడియెట్ పాస్ అయిన విద్యార్థులకు పారామెడికల్ కోర్స్ లతో ఉజ్వల భవిష్యత్ ఉంటుందన్నారు. రెండు సంవత్సరాల కాలపరిమితితో పలు రకాల కోర్సులు కళాశాలలో అందుబాటులో ఉన్నట్లు చెప్పారు. పారామెడికల్ కోర్సులలో డిప్లొమా ఇన్ మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్, డిప్లొమో ఇన్ మల్టీ పర్పస్ హెల్త్ అసిస్టెంట్ ఫర్ మేల్., అనస్థీషియా టెక్నీషియన్, డయాలసిస్ టెక్నీషియన్, ఆపరేషన్ థియేటర్ టెక్నీషియన్, రేడియాలజీ తదితర మెడికల్ కోర్సులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఇంటర్మీడియెట్లో హెచ్ఈసి, సిఇసి, ఎంపిసి, బైపిసి ఏంఇసీ, ఏ గ్రూప్ చదివిన వారైనా పారామెడికల్ కోర్సులలో చేరవచ్చని చెప్పారు. కోర్సు పూర్తి చేసిన విద్యార్థులు, ప్రభుత్వ ఉద్యోగాలు పొందేందుకు, స్వయం ఉపాధి అవకాశాలు ఏర్పాటు చేసుకునేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. తీర ప్రాంత విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు అడ్మిషన్ కొరకు 9849 151 924 నంబర్ కు సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయులు షేక్ రిజ్వానా, విద్యార్థులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి ఆర్డీవో ఆదేశానుసారం అంతర్గాం మండలంలో ని రేషన్ షాప్ లను తనిఖీ చేసిన -అంతర్గాం తాసిల్దార్ రమేష్....



రామగుండం ఆగస్టు 08 జనం రిపోర్టర్ : అంతర్గాం మండలం కేంద్రంలో పెద్దపల్లి జిల్లా ఆర్డీవో ఆదేశానుసారం అంతర్గాం మండలంలోని రేషన్ షాప్ లోని తనిఖీ చేసిన అంతర్గాం తాసిల్దార్ రమేష్ కుమార్ ఈ సందర్భంగా అంతర్గాం తాసిల్దార్ మాట్లాడుతూ, పెద్దపెల్లి జిల్లా ఆర్డీవో ఆదేశానుసారం మండలం లోని ప్రతి పౌర సరఫరా కేంద్రాల వద్దకు వెళ్లి గ్రామంలో ప్రతి డీలర్ రేషన్ బియ్యాన్ని గ్రామంలోని ప్రజలకు సరఫరా చేస్తున్నారా లేదా, పక్కదారి పట్టిస్తున్నారా అని తెలుసుకుంటూ గ్రామంలోని అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ అందే విధంగా డీలర్ చూడాలని, మండలంలోని ప్రతి రేషన్ డీలర్ ను మిగులు, తగులు రేషన్ బియ్యం లెక్కలు అడిగి తెలుసు కోవడం జరిగిందని, ప్రభుత్వం అందిచ్చేటువంటి రేషన్ పక్కదారి పట్టిస్తే వారి పైన చట్టరీత్యా చర్యలు తీసుకోబడును అని అంతర్గాం తాసిల్దార్ రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అంతర్గాం తాసిల్దార్ రమేష్, రెవెన్యూ మండల పరిశీలక అధికారులు ఎగ్గటి శ్రీధర్, శ్రీమన్, వీఆర్ఏలు ప్రవీణ్ కుమార్, నాగేష్ , రాజు, రెవెన్యూ అధికారులు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## పట్టణ సిఐ గా ఏ. మల్లికార్జున రావు బాధ్యతలు

బాధ్యతలు స్వీకరిస్తున్న సిఐ మల్లికార్జున రావు




రేపల్లె ఆగస్టు 08 జనం రిపోర్టర్ : పట్టణ సీఐగా ఏ మల్లికార్జున రావు గురువారం పదవి బాధ్యతలు స్వీకరించారు. రేపల్లె రూరల్ సిఐగా విధులు నిర్వహించిన మల్లికార్జున రావు సాధారణ బదిలీల్లో భాగంగా టౌన్ సర్కిల్ కార్యాలయానికి వచ్చారు. ఇప్పటివరకు పట్టణంలో సీఐగా విధులు నిర్వహించిన నజీర్ బేగ్ విఆర్ కు వెళ్లారు. పదవి బాధ్యతలు స్వీకరించిన మల్లికార్జునరావు మాట్లాడుతూ పట్టణంలో లా అండ్ ఆర్డర్ ను పటిష్టంగా అమలు పరుస్తామని చెప్పారు. రౌడీ షీటర్ల పట్ల కఠినంగా వ్యవహరిస్తామని శాంతిభద్రతలు కాపాడుతామని తెలిపారు.

# రేపే జాతీయస్థాయి కళోత్సవాలు....

-పలురంగాల ప్రతిభావంతులకు 'నల్లవజ్రం' పురస్కారాలు....

-నిర్వహిస్తున్న తారా ఆర్ట్స్ అకాడెమీ జయప్రదం చేయండి...!

-ఇఫ్టా జాతీయ సమితి నాయకులు కె.స్వామి, ప్రముఖ కళాకారులు దామెర శంకర్ పిలుపు....



రామగుండం ఆగస్టు 08 జనం రిపోర్టర్ : ఔత్సాహిక కళాకారులను ప్రోత్సహించాలని, మరుగున పడుతున్న కళను వెలికితీయాలని, వివిధ రంగాలలో ప్రఖ్యాతిగాంచిన అతిరథ మహారథులను సత్కరించాలని, తెలుగు తేజాన్ని దశదిశలా చాటాలనే సత్సంకల్పంతో, సదాశయంతో ఏర్పడిన సంస్థ తారా ఆర్ట్స్ అకాడమీ అని ఇఫ్టా జాతీయ సమితి నాయకులు కె. స్వామి, ప్రముఖ కళాకారులు దామెర శంకర్ అన్నారు. గురువారం ఎన్టీపీసీ-జ్యోతి నగర్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ ఎనిమిది సంవత్సరాల క్రితం ప్రఖ్యాత కళామందిరం హైదరాబాద్ త్యాగరాయగాన సభలో సంస్థ ఏర్పడిన నాటినుండి రాష్ట్రీయంగా, జాతీయంగా, అంతర్జాతీయంగా అనేక వేదికలపైన వందలాది మంది కళాకారులను పరిచయం చేసి, విభిన్న కళారూపాలను ప్రదర్శింపజేసిన సంస్థ తారా ఆర్ట్స్ అకాడమీ అని అన్నారు. అండమాన్ నుండి అమెరికాదాకా అనేకమంది కళాకారులను తీసుకువెళ్లి గొప్ప సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించిందన్నారు. ప్రతిష్టాత్మక తానా మహాసభల్లో కూడా తారా ఆర్ట్స్ అకాడమీ తరఫున కళా ప్రదర్శన ఇవ్వడం అంటే మన తెలుగు రాష్ట్రాలకు గర్వకారణం అన్నారు. ఆ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు సంకె రాజేష్ ఈసారి ఆగస్టు 10, 11 తేదీల్లో మన ఎన్టీపీసీ టీటీఎస్ లోని ఈడిసి ఆడిటోరియంలో జాతీయస్థాయి కళోత్సవాలు నిర్వహించడానికి పూనుకోవడాన్ని అందరూ స్వాగతిం చాలన్నారు. సింగరేణి బిడ్డగా.. గోదావరి ఖనివాసిగా గత 25 సంవత్సరాల నుండి కళాకారులుగా, కళాసేవకులుగా అనేక ప్రాంతాల్లో అవార్డులు అందుకున్న సంకె రాజేష్ మన ఊరి ఘనతను చాటి చెప్పటానికి, సింగరేణి ఖ్యాతిని ప్రపంచానికి తెలియజేయడానికి ఈ కళోత్సవాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ ఉత్సవాల్లో వివిధ రాష్ట్రాల నుండి కళా ప్రదర్శనలు నిర్వహించడంతోపాటు సింగరేణి ప్రాంతం నుండి ఎదిగినటువంటి సింగరేణి కార్మికులు, కార్మిక కుటుంబ సభ్యులు, మన నల్లబంగరు నేలతో పేగు బంధం, ఇతరత్రా అనుబంధం ఉన్న పలు రంగాల ప్రతిభావంతులను 'నల్లవజ్రం' అనే కీర్తి పురస్కారంతో సత్కరించి, గౌరవించుకునే ప్రత్యేక కార్యక్రమం కూడా ఉంటుం దన్నారు. సింగరేణి వ్యాప్తంగా గత 30, 40 ఏళ్లుగా అనేక రంగాల్లో కృషి చేసిన, చేస్తున్న సింగరేణి పారిశ్రామిక ప్రాంతం ప్రముఖులను ఎంపిక చేసి సన్మానించడం మహత్కార్యంగా అభివర్ణించారు. సింగరేణి అంటేనే సిరులవేణి, మట్టిలో మాణిక్యాలకు, కళా రత్నాలకు నిలయమైన భూమి అంటూ వందలాదిగా అనేకమంది, అనేక రంగాల్లో సేవలందిస్తున్నప్పటికీ.. అంతమందిని ఒకేసారి సత్కరించడం సాధ్యం కాదు గనుక ఈ ఏడు నుండి ప్రతియేటా 'నల్ల వజ్రం' పురస్కారాలు ఉంటాయని ప్రకటించారు. శాసనసభ్యులు ఎంఎస్ రాజ్ ఠాకూర్, రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ శ్రీనివాస్, మేయర్ బంగి అనిల్ కుమార్ ఆశీస్సులు అందజేసి సంపూర్ణ సహకారం అందిస్తామని, అండదండలు ఇస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. స్థానిక రాజకీయ, కార్మిక నాయకులు, తమ సహాయ సహకారాలు అందించి, ఈ ఉత్సవాలను జయప్రదం చేయడం ద్వారా మన ఖని ఖ్యాతిని చాటాలని విజ్ఞప్తి చేశారు. ఇంకా ఈ మీడియా సమావేశంలో మేకల శ్రీధర్ యాదవ్, ప్రముఖ కళాకారులు మేజిక్ రాజా, దయా నర్సింగ్, చంద్రపాల్ పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాల అమలుకై ఉద్యమిద్దాం...!

ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీల అమలుకై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదిద్దాం...!

పెద్దపెల్లి జిల్లా కలెక్టరేట్ ముందు జరిగిన ధర్నాలో

-జూపాక శ్రీనివాస్.....




రామగుండం ఆగస్టు 08 జనం రిపోర్టర్ :గురువారం గోదావరిఖని ఐఎఫ్టియు కార్యాలయంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంథా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెద్దపెల్లి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి, కలెక్టర్ కి వినతిపత్రాన్ని సమర్పించడం జరిగింది. ఈ ధర్నాకు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ.రేషన్ కార్డులు, కొత్త పెన్షన్లు, ఇళ్లు, ఇళ్ళ స్థలాలు, తదితర అనేక సమస్యల పరిష్కారం కోసం పేద ప్రజలు సంవత్సరాల తరబడి ఎదురు చూస్తున్నారు. వృద్ధులవుతూ, తమ పిల్లలు పెరిగి పెద్దవాళ్ళయి. పెండ్లిలయ్యి వేరుపడి అరుకుగా బతుకుతున్న పేద జీవులు వీటి కోసం అలమటిస్తున్నారు. కేసీఆర్ ఊరికు దూరంగా కట్టించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళు ఎందుకూ పనికిరాకుండా పోయాయి. ఎవరో ఒకరిద్దరికే అవి లభించాయి. అలానే కొత్త రేషన్ కార్డులు, కొత్త పెన్షన్లు లేక 10 సంవత్సరాల కేసీఆర్ నిరంకుశ పాలన పోయి కాంగ్రెస్ పాలన వచ్చింది. కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి ఎన్నో వాగ్దానాలు వేసింది. ఆరు గ్యారంటీలు, ఇంకా ఎన్నో హామీలు మానిఫెస్టోలో ఇచ్చింది. రేవంత్ రెడ్డి ముఖ్య మంత్రిగా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి నెలలు పూర్తి కావస్తున్నది, ఇచ్చిన వాగ్దానాల అమలులో తాత్సారం కలిపిస్తున్నది. రైతుల, వ్యవసాయ కార్మికుల, విద్యార్థుల, యువజనుల, మహిళల తదితర అన్ని వర్గాల ప్రజలు సమస్యలు అనేకం వున్నాయి. వ్యవసాయాన్ని సంక్షోభం నుంచి రక్షించడానికి ఎం.ఎస్.పి కోసం కేంద్రంతో కొట్లాడటంతో పాటు, అన్ని రకాల పంటలకు బోనస్ వున్నది పాత, కొత్త రుణాలు మాఫీ చేయడంతోపాటు కొత్త రుణాలు ఇవ్వాలి, వ్యవసాయ కార్మికుల కోసం చట్టం అమలు చేయాలి, వారికిస్తానన్న 12 వేల పెన్షన్ కూడా అమలు చేయలేదు. నిరుద్యోగ ఖాళీలన్నింటిపై శ్వేతపత్రం ప్రకటించి వారికి కా క్యాలెండర్ ప్రకటించి భర్తీ చేయాలి, విద్యార్థుల స్కాల ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలు సంబరాల తరబడి పెండింగ్లో వున్నాయి. వాటిని విడుదల చేయడంలో తీవ్ర జాప్యం జరుగుతున్నది. గ్రామ పంచాయితీల పనులకు బిల్లులు విడుదల చేయక పోవడం మూలంగా ఇబ్బందులు పడుతున్న పరిస్థితి ఉన్నది. ఆరోగ్యశ్రీ బిల్లులు రోగులను ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. పోడు భూముల సమస్య పూర్తిగా పరస్కారం కాలేదు, ధరణి సమస్యలు రైతులను ఇంకా వేధిస్తున్నాయి. కాంగ్రెస్ కొత్త ప్రభుత్వం ప్రజా డిమాండ్ల పరిష్కారం కోసం తక్షణమే పూనుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. ఈ డిమాండ్ల సాధన కోసం సీపీఐ ఎం.ఎల్.మాస్ ప్రజా పంథా రాష్ట్ర వ్యాప్తంగా దశల వారి ఆందోళనలు నిర్వహించాలని,భావించింది దానిలో భాగంగానే పెద్దపెల్లి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ప్రజలంతా పోరాటపాట పట్టాలని ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంథా జిల్లా సహాయ కార్యదర్శి గుజ్జుల సత్యనారాయణ రెడ్డి, పెద్దపెల్లి డివిజన్ కార్యదర్శి తోకల రమేష్, అంతర్గా మండల కార్యదర్శి గుమ్మడి వెంకన్న, జిల్లా నాయకులు ఆడెపు శంకర్, మార్త రాములు, గొల్లపల్లి చంద్రయ్య, పెంద్యాల రమేష్, కోడిపుంజుల లక్ష్మి, కట్ట తేజేశ్వర్, పి డి ఎస్ యు ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు అంగడి కుమార్ పి డి ఎస్ యు జిల్లా ఉపాధ్యక్షుడు బడావత్ సన్నీ మార్త రాధ,బండి అశోక్ గౌడ్, తిగుట్ల నవీన్, గోర్క శ్రీనివాస్ గౌడ్, కందుల రాజయ్య, పొన్నగంటి రాజయ్య, అందె సతీష్, కలవల రాయమల్లు, నాని జానీ, దోత్తుల హనుమయ్య, ఓదెలు పాల్గొన్నారు.




# కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన దళిత వ్యతిరేక బడ్జెట్ అరకొర నిధులు కేటాయింపు....

-16.2 శాతం కేటాయించాల్సి ఉండగా 11 శాతం మించలేదు...

-ప్రయివేట్ రంగంలోనూ రిజర్వేషన్ల కల్పనకు బిల్లు ప్రవేశపెట్టాలి...

-షెడ్యూల్డ్ కులాల సబ్ ప్లాన్ని జాతీయ స్థాయిలో అమలు చేయాలి...

-ఖనిలో దళిత హక్కుల పోరాట సమితి నాయకుల నిరసన.....



రామగుండం ఆగస్టు 08 జనం రిపోర్టర్ : కేంద్ర బడ్జెట్ దళిత వ్యతిరేక బడ్జెట్ అని, దీనికి వ్యతిరేకంగా నేడు దేశవ్యాప్తంగా నిరసనలలో భాగంగా పెద్దపల్లి జిల్లా దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో గురువారం ఖని లోని మున్సిపల్ టీ జంక్షన్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి అనంతరం నిరసన తెలిపారు.అనంతరం డిహెచ్పిఎస్ జిల్లా కార్యదర్శి కందుకూరి రాజారత్నం, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మద్దెల దినేష్ మాట్లాడుతూ దళిత సమాజాన్ని ఈ బడ్జెట్ పూర్తిగా నిర్లక్ష్యం చేసిందన్నారు. బడ్జెట్ కేటాయింపులు,వ్యయాలను పెంచాలని, షెడ్యూల్డ్ కులాల సబ్ప్లాన్ (ఎస్సీఎస్పీ)ని జాతీయ స్థాయిలో అమలు చేయాలన్నారు. ప్రయివేటు రంగంలో దళితులకు రిజర్వేషన్లు కల్పించేందుకు ప్రస్తుత పార్లమెంటు సమావేశాల్లో బిల్లును ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. దేశంలోని దళితులు ప్రధానంగా వ్యవసాయ కార్మికులకు గానూ, అసంఘటిత రంగాల్లోనూ ఉపాధి పొందుతున్నారన్నారు. సామాజిక అభివృద్ధికి, దళిత సంక్షేమానికి కేంద్రం ప్రతి యేటా తగిన బడ్జెట్ కేటాయించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. కానీ దశాబ్ద కాలంగా బీజేపీ హయాంలో షెడ్యూల్డ్ కులాల బడ్జెట్ ఖర్చులు తగ్గుముఖం పట్టాయన్నారు. దళిత జనాభా నిష్పత్తికి అనుగుణంగా కేటాయింపులు లేకపోగా, సవరించిన బడ్జెట్ల ప్రకారం కేటాయించిన నిధులు సైతం తగ్గుముఖం పడుతున్నాయని విమర్శించారు. నిటీ ఆయోగ్ సిఫారసులు, దళిత జనాభా ప్రకారం షెడ్యూల్డ్ కులాలకు రావాల్సిన కేటాయింపులు 16.2 ఉండాలని, కానీ గడిచిన పదేండ్ల బడ్జెట్ అంచనాల్లో బడ్జెట్లో 11 శాతం దాటలేదని పేర్కొన్నారు. ఎస్సీలకు కేటాయించిన మొత్తం రూ.1,65,493 కోట్లు కాగా, ఇందులో 3.2 శాతం (రూ.46,195 కోట్లు) మాత్రమే నేరుగా ఎస్సీలకు చేరుతోందన్నారు. కేంద్ర బడ్జెట్ 2024-25లో సామాజిక న్యాయం, సాధికారత శాఖ కోసం నివేదించిన మొత్తం కేటాయింపులు రూ.13,000 కోట్లని, ఇది 2023-24 తో పోలిస్తే రూ.163 కోట్లు పెరిగిందన్నారు. ఈ కేటాయింపులు 2023-24లో సవరించిన అంచనాల్లో రూ.9,853.32 తగ్గించారన్నారు. షెడ్యూల్డ్ కులాల కోసం పోస్ట్-మెట్రిక్ స్కాలర్షిప్లకు మొత్తం బడ్జెట్లో గణనీయమైన వాటా కేటాయింపు 49 శాతం పొందినప్పటికీ గతేడాదితో పోలిస్తే ప్రస్తుతం ఎలాంటి మార్పు లేదన్నారు. 2023-24 లో రూ.6,359 కోట్లు కేటాయించగా, అదే ఏడాది సవరించిన అంచనాల్లో రూ.5,400 కోట్ల కేటాయింపు తగ్గిందని తెలిపారు.షెడ్యూల్డ్ కులాలను సామాజిక అభివృద్ధిలోకి తీసుకురావడానికి బడ్జెట్లో కేటాయింపులను సవరించాలని, ప్రభుత్వ రంగ ప్రయివేటీకరణను ఆపాలని, బ్యాక్లాగ్ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని, దళితులకు ప్రయివేటు రంగాల్లో రిజర్వేషన్ల బిల్లును ఈ పార్లమెంట్ సమావేశాల్లో ప్రవేశపెట్టాలని,షెడ్యూల్డ్ కులాల అభివృద్ధికి నిధుల కేటాయింపు,వినియోగాన్ని నిర్ధారించడానికి జాతీయ స్థాయిలో సబ్ ప్లాన్ చట్టాన్ని అమలు చేయాలన్నారు.అదే విధంగా విద్య, ఉపాధి, పారిశ్రామిక రంగాల్లో షెడ్యూల్డ్ కులాల వారి భాగస్వామ్యం, సాధికారతను మెరుగుపరచడానికి తగిన వనరులను అందించాలన్నారు. పదోన్నతుల్లో రిజర్వేషన్ల రాజ్యాంగ రక్షణను అనుసరించాలని ,దళితులపై అఘాయిత్యాలు జరగకుండా నిరోధించడానికి ఎస్సీ, ఎస్టీ లైంగికదాడి నిరోధక చట్టాన్ని స్ఫూర్తిగా అమలు చేయాలన్నారు.ఇంకా ఈ కార్యక్రమంలో దళిత కుల పోరాట సమితి నాయకులు జనగామ జగదీష్ ,దుర్గం రాజేశ్వరరావు, గంగారపు ప్రసాద్, కాంట్రాక్ట్ కార్మిక సంఘం నాయకులు ఏం.ఏ. గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## రాఘవపూర్, సబితం గ్రామాలలోని ఈజిఎస్ వర్కర్లకు సఖి కేంద్రం అవగాహన సదస్సు...

-సఖి కేంద్రం సెంటర్ అడ్మినిస్ట్రేటర్ దారుణ స్వప్న....



రామగుండం ఆగస్టు 08 జనం రిపోర్టర్ :గురువారం పెద్దపెల్లి మండలంలోని రాఘవపూర్, సబితం గ్రామాలలోని ఈజిఎస్ వర్కర్లకు సఖి కేంద్రం యొక్క అవగాహన సదస్సును నిర్వహించి, సఖి కేంద్రం సెంటర్ అడ్మినిస్ట్రేటర్ దారుణ స్వప్న మాట్లాడుతూ, మహిళల హక్కుల గురించి, జెండర్ ఈక్వాలిటీ, సైబర్ క్రైమ్, గృహహింస, వరకట్న వేధింపులు, పనిచేసే చోట వేధింపుల గురించి, వివరించడం జరిగింది. అలాగే చదువుకుంటున్న ఐదు రకాల సేవలను గురించి, హెల్ప్ లైన్ నెంబర్లు 100,181,1098,112,1930,14567 వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళా సాధికారిక కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ సుచరిత , ఫీల్డ్ ఆఫీసర్ స్, సంపత్,రమేష్ లు పాల్గొన్నారు.

## పులసలు నూతల లో పాఠశాలఏకగ్రీవం, చైర్మన్ ఎస్ ఆంజనేయులు,, వైస్ చైర్మన్ వై అశ్విని



నార్పల,ఆగస్టు 08 జనం రిపోర్టర్ :నార్పల, పులుసు నూతల లోగ్రామంలోని ప్రభుత్వ పాఠశాలల్లో గురువారం జరిగిన ఎస్.ఎం.సి ఎన్నికలలో పాఠశాలలో టిడిపి మద్దతుదారులు గెలుపొందారు. చైర్మన్ ఎస్ ఆంజనేయులు, వై అశ్విని, ఆవుల పెద్దయ్య, ఆవుల అశోక్, ఆవుల వెంకటయ్య, సంగం సాంబశివుడు, బెస్త రామయ్య, బెస్త గంగాధర, ఆవుల శ్రీనివాసులు, ఆధ్వర్యంలో ఈ ఎన్నికలలో టిడిపి మద్దతుదారులు చైర్మన్ పదవిలను కైవసం చేసుకున్నారు ఇందులో పులస నూతల పాఠశాల పాఠశాల హెడ్మాస్టర్ జనార్ధన్, కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలిపిన చైర్మన్ ఎస్ రామాంజ నేయులు మరియు బూత్ కమిటీ సభ్యులు కృషి చేశారు.

## రైతులు ఈ క్రాప్ నమోదు చేసుకోవ సమావేశంలో మాట్లాడుతున్న ఏ డి ఏ విజయ్ బాబు.



రేపల్లె ఆగస్టు 08 జనం రిపోర్టర్ : వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు సలహాలు పాటించి రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులపై అవగాహన పెంచుకోవాలని సహాయ వ్యవసాయ సంచాలకులు ఆర్ విజయబాబు తెలిపారు. గురువారం రేపల్లె మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో వి ఏ ఓ లతో పొలంబడి, ఈక్రాప్ నమోదు లపై ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజయబాబు మాట్లాడుతూ ఈపంట- నమోదు అనేది పంటవేసిన ప్రతి రైతు పంట నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ పంటలో నమోదు చేసుకున్న రైతులకు ప్రభుత్వం అందించి పంటనష్టపరిహారం, పంటల బీమా, పంట ఋణాలు, అన్నదాత సుభాభవ పథకాలు అందించటం జరుగుతుందన్నారు. రైతుసేవా కేంద్రాలులో విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్లు రైతులకు అందు- బాటులో ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో రేపల్లె డివిజన్లోని ఆయా మండలాలకు చెందిన అగ్రికల్చర్ అధికారులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ - క్రిమిలేయర్ రాజ్యాంగ విరుద్ధం

### మాట్లాడుతున్న జైభీమ్ రావ్ భారత్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, దోవా రమేష్ రాంజీ



రేపల్లె ఆగస్టు 08 జనం రిపోర్టర్ : క్రిమిలేయర్ ను అమలు చేస్తూ ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్లను ఉపకలాల వారీగా వర్గీకరించి రాష్ట్రాలు అమలు చేసుకోవచ్చని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు రాజ్యాంగ విరుద్ధమని జై భీమ్ రావ్ భారత్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి న్యాయవాది దోవా రమేష్ రాంజీ ధ్వజమెత్తారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రమేష్ రాంజీ మాట్లాడుతూ కేంద్రంలో భారతీయ జనతా పార్టీ దేశంలో రిజర్వేషన్ల వ్యవస్థను పూర్తిగా ఎత్తివేసి మనువాద పాలనను అమలు చేయటానికి ఇటువంటి తీర్పులను ఉన్నత న్యాయస్థానం ద్వారా చెప్పించడం గర్హనీయమన్నారు. ఇప్పటివరకు కొన్ని రాష్ట్రాలకే పరిమితమైనటువంటి విభజన వాదంను దేశవ్యాప్త సమస్యగా మార్చి ఎస్సీ ఎస్టీ వర్గాల విద్యావంతులు మేధావులు రాజకీయ పార్టీల ప్రతినిధులను ముక్తకంఠంతో సుప్రీం తీర్పును వ్యతిరేకించేలా ఒక తాటిపైకి తీసుకురావడాన్ని అంబేద్కర్ వాదులుగా హర్షిస్తున్నామన్నారు. సుప్రీంకోర్టు తీర్పుపై మాజీ న్యాయమూర్తి హైకోర్టు ప్రముఖ న్యాయవాది జైభీమ్ రావ్ భారత్ పార్టీ అధ్యక్షులు జడ శ్రావణ్ కుమార్ అప్పీలుకు వెళ్లనున్నట్లు తెలియజేశారు. ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్ల వర్గీకరణ రాజ్యాంగం ఆర్టికల్ 341 కి చట్ట సవరణ చేస్తూ పార్లమెంట్లో 2/3 మెజారిటీ సాధించాలని, రాష్ట్రపతి ఉత్తర్వులు ద్వారానే అమలు సాధ్యమని నిబంధనలు చెబుతున్నప్పటికీ సుప్రీంకోర్టు ఏడుగురు సభ్యులు ధర్మాసనం, రాష్ట్రాల్లో పరిపాలనలో ఉన్నటువంటి రాజకీయ పార్టీలు ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్లను వర్గీకరించి క్రిమిలేయర్ విధానంతో అమలు చేసుకోవచ్చని తీర్పులను ఇస్తూ ఆదేశాలను ఇవ్వడం శోచనీయమన్నారు. ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్లను ఆయా వర్గాలు ఎదుర్కొంటున్నటువంటి అస్పృశ్యత అంటరానితనం ఆధారంగా ఒకే గాటిన కట్టివేయ బడినవియని ఆర్థిక అభివృద్ధి పరంగా కావని పేర్కొన్నారు. దేశంలో దళిత బహుజన పార్టీల మనుగడలను ప్రశ్నార్థకం చేసేందుకే మనువాద రాజకీయ పార్టీలు ఇటువంటి కుట్రలకు తెరతీస్తున్నాయని అన్నారు. బహుజన్ సమాజ్ పార్టీ అధ్యక్షురాలు కుమారి మాయావతి, లోక్ జనశక్తి పార్టీ అధినేత కేంద్ర మంత్రివర్యులు చిరాగ్ పాశ్వాన్, రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా నేత కేంద్ర సహాయ మంత్రి రాందాస్ అత్వాలే ఆజాద్ సమాజ్ పార్టీ అధినేత పార్లమెంటు సభ్యులు చంద్రశేఖర్ ఆజాద్ రావణ్ లు సుప్రీంకోర్టు తీర్పును వ్యతిరేకిస్తూ రివిజన్ పిటిషన్లు దాఖలు చేస్తున్నటువంటి విధానాన్ని ఎస్సీ ఎస్టీ వర్గాల్లోని అన్ని కులాలు గ్రహించాలన్నారు. దుర్మార్గమైనటువంటి క్రిమిలేయర్ విధానంను అమలు చేస్తే ఒక ప్యూన్ ఉద్యోగి కుటుంబం శాశ్వతంగా రాజ్యాంగ ఫలాలకు దూరమవుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ లోని వెనుకబడిన కులాల సాధికారత పట్ల తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులకు చిత్తశుద్ధి ఉంటే లిక్కర్ మైనింగ్ వ్యాపారాలు, పెద్దపెద్ద కాంట్రాక్టులను వారికి అప్పజెప్పాలని, లక్షలాది ఎకరాల ప్రభుత్వ భూమిని వారికి పంచి పెట్టాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు తీర్పునకు వ్యతిరేకంగా ఎస్సీ ఎస్టీ సమాజాన్ని చైతన్యం చేసి వర్గీకరణ వాదానికి వ్యతిరేకంగా ఈ రాష్ట్రంలో ప్రజా పోరాటాలు చేయడానికి మా వంతు పాత్రను పోషిస్తామని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పోతార్లంక శివ వెంకటేశ్వరరావు, రేపల్లె మండల కన్వీనర్ కర్రా బాబురావు, నియోజకవర్గ కార్యదర్శి పంతగాని నాగేశ్వరరావు, తెనాలి లావణ్య సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా "స్వచ్ఛదనం - పచ్ఛదనం" మాజీ జెడ్పీ చైర్మన్..

-ప్రజలను భాగస్వామ్యం చేస్తూ "స్వచ్ఛదనం - పచ్ఛదనం" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి...

-సీజనల్ వ్యాధుల నివారణకు అధికారులు సమన్వయంతో పని చేయాలి....

-"స్వచ్ఛదనం - పచ్ఛదనం"




నిజామాబాద్ ఆగస్టు 08 జనం రిపోర్టర్ : అమ్రద్ గ్రామం లో "స్వచ్ఛదనం - పచ్ఛదనం" కార్యక్రమ నిర్వహించిన నిజామాబాద్ జిల్లా మాజీ జెడ్పి చైర్మన్, నిర్వహించిన కార్యక్రమాల వివరాలను ఆయన అడిగి తెలుసు కున్నారు. "స్వచ్ఛదనం - పచ్ఛదనం" కార్యక్రమ నిర్వహణకు గ్రామాల. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా మాజీ జెడ్పి చైర్మన్ మాట్లాడుతూ. ప్రజలు అనారోగ్యం బారిన పడకుండా ఉండాలంటే పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని, సమర్థవంతంగా పారిశుధ్య నిర్వహణ ద్వారా ప్రజల ఆరోగ్యం మెరుగు పడుతుందని, గ్రీనరీ పెంచడం ద్వారా కాలుష్యం తగ్గుతుందని, పర్యావరణ సంరక్షణ సాధ్యమవుతుందని, ఈ లక్ష్యాలతో ప్రభుత్వం "స్వచ్ఛదనం - పచ్ఛదనం" కార్యక్రమాన్ని ప్రారంభించిందని అన్నారు. నిజాంబాద్ జిల్లాలో ప్రతి గ్రామం, పట్టణాలలోని వార్డులలో స్వచ్ఛదనం - పచ్ఛదనం కార్యక్రమాన్ని నిర్వహించాలని, నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం త్రాగు నీటి సరఫరా, ఇంకుడు గుంతల నిర్మాణం, మురికి కాల్వలను, నీటి నిల్వ ప్రాంతాలను శుభ్రం చేయడం, రోడ్ల పై ఉన్న గుంతలను పూడ్చడం, సీజనల్ వ్యాధుల నియంత్రణ పై అవగాహ చర్యలు, డ్రై డే, ప్రభుత్వ సంస్థలను శుభ్రం చేయడం వంటి



కార్యక్రమాలను ప్రజల భాగస్వామ్యంతో విజయవంతంగా నిర్వహించాలని అన్నారు. సీజనల్ వ్యాధుల నియంత్రణకు వైద్య శాఖ పంచాయతీరాజ్ శాఖ మున్సిపల్ వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని అన్నారు. స్వచ్ఛదనం -పచ్ఛదనం కార్యక్రమ నిర్వహణకు గ్రామ స్థాయిలో, మున్సిపల్ వార్డు స్థాయిలో నియమించిన ప్రత్యేక బృందాలను పూర్తి స్థాయిలో వినియోగించాలని, "స్వచ్ఛదనం - పచ్ఛదనం" కార్యక్రమాన్ని మాజి జడ్పీ చైర్మన్ విట్టల్ రావు అన్నారు ఇతర ఉన్నతాధికారులు ప్రత్యేకంగా పర్యవేక్షించాలని ఆయన కోరారు. "స్వచ్ఛదనం - పచ్ఛదనం" కార్యక్రమం సక్రమంగా అమలయ్యే మన గ్రామాలు పట్టణాలను పరిశుభ్రత, పచ్ఛదనం పెంపొందేలా తీర్చిదిద్దాలని, ప్రజలను పెద్ద ఎత్తున భాగస్వామ్యం చేస్తూ "స్వచ్ఛదనం - పచ్ఛదనం" కార్యక్రమాన్ని విజయ వంతంగా అమలు చేయాలని అన్నారు.

## షీ టీమ్స్ ,సైబర్ క్రైమ్ , టి-సేఫ్ యాప్ , చైల్డ్ లైన్, గంజాయి ల సమాచార, సహాయ పోస్టర్ ఆవిష్కరణ.....

### ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో వుంటూ ప్రజా రక్షణ పోలీస్ భాద్యత

-పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్....




రామగుండం ఆగస్టు 08 జనం రిపోర్టర్ : షీ టీమ్స్ ,సైబర్ క్రైమ్ , టి-సేఫ్ యాప్ , చైల్డ్ లైన్ , గంజాయి కి సంబందించిన ఏదైనా సమాచారం అందించడం కోసం, ఎవరైనా ఆపద సమయం లో పోలీస్ సహాయం కోసం, ప్రజల్లో చైతన్యం కల్పించడానికి రూపొందిన వాల్ పోస్టర్‌ను గురువారం సిపి కార్యాలయం లో రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ అధికారులతో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ. పెట్రోల్ కార్,బ్లూ కోల్ట్స్ సిబ్బంది నిరంతరం 247 గస్తీ నిర్వహిస్తూ, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో వుంటూ ఎవరైనా అనుకోని ఆపదలో చిక్కుకున్న సమయంలో డయల్ 100 కాల్ చేస్తే వెంటనే సత్వర స్పందన కలిగి, తమను కాపాడేందుకు పోలీసులు వస్తారని భరోసా కల్పిస్తూ, సాంకేతిక పరిజ్ఞానం ను వినియోగిస్తూ జిపిఎస్ మ్యాప్ ఆధారంగా బాధితులను క్షణంలో చేరుకొని తక్షణ సహాయం అందించడం జరుగుతుంది. మహిళలు, చిన్న పిల్లల రక్షణ విషయంలో పోలీస్ శాఖ పటిష్టమైన చర్యలు చేపట్టడం జరిగిందని, మహిళల భద్రత, ఆకతాయిల వేధింపుల నుండి మహిళల రక్షణ కొరకు షీటీమ్స్, ఆధ్వర్యంలో విద్యార్థినీలు, మహిళలకు అవగాహన కల్పిస్తూ నిరంతరం వారికి అందుబాటులో ఉంటున్నారని రామగుండము పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ అన్నారు. ఎవరైనా వేధించిన, రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేళనగా మాట్లాడిన, ఉద్దేశపూర్వకంగా వెంబడించిన విద్యార్థినిలు, మహిళలు అత్యవసర పరిస్థితులలో రామగుండం పోలీస్ కమిషనరేట్ పోలీస్ కంట్రోల్ రూం నెంబర్ 8712656597, షీ టీం నెంబర్ 6303923700 కి కాల్ చేసి, వాట్సాప్ ద్వారా సందేశం పంపించి లేదా డయల్ 100 కు కాల్ చేసి తక్షణ పోలీస్ సహాయం పొందాలని సూచించారు. మహిళలు,చిన్నారుల భద్రత కోసం, ముఖ్యంగా మహిళలు ఒంటరిగా ప్రయాణించే సందర్భాల్లో భద్రతకు తక్షణ సహాయం అందించడానికి, లైవ్ లొకేషన్ షేర్ చేయడానికి, ప్రయాణమార్గం నావిగేట్ చేయడానికి, ఆకస్మిక మార్పులు జరిగినప్పుడు పసిగట్టి పోలీసులు అప్రమత్తం కావడానికి వీలైన అనేక ప్రత్యేక ఫీచర్లతో టీ సేఫ్ యాప్ రూపొందించారని ఇట్టి యాప్ ను అందరు ఉపయోగించుకోవలన్నారు.గంజాయికి బానిసలుగా మారి యువత తమ భవిష్యత్తు నాశనం చేసుకొంటుందని దాని వలన వారి జీవితాలు విచ్చిన్నం కావడంతో పాటు తల్లిదండ్రులు మానసిక క్షోభకు గురైవుతున్నారని, గంజాయి, మత్తు పదార్థాల నిర్మూలనకు ప్రజలందరు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి , రామగుండం కమిషనర్ పరిధిలో గంజాయి, మత్తు పదార్థాల అక్రమ రవాణా, సరఫరా, క్రయ, విక్రయాలకు పాల్పడేవారి,పేకాట, కోడి పందాలు ఆడేవారిపై, గుడుంబా తయారీ, అక్రమ రవాణా,ఉద్యోగాలు ఇప్పిస్తామని డబ్బులు వసూలు చేసేవారి, ఇల్లీగల్ ఫైనాన్స్, భూ కబ్జాలకు పాల్పడుతూ, ప్రజలను ఇబ్బందులకు గురిచేయడం, ఇతర చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాల సమాచారాన్ని పోలీస్ కంట్రోల్ రూం నెంబర్ 8712656597, 8712656607 లకు ఇవ్వాలని, పాల్పడే వారిపై సమాచారం ఇచ్చిన వారి వివరాలు గొప్యంగా వుంచబడుతాయని సిపి తెలిపారు. సాదారణగా ప్రజలు అత్యాశ, అమాయకత్వం వలన సైబర్ నేరాలకు గురి అవుతున్నారని అనారు. ప్రస్తుతం సమాజంలో సైబర్ నేరగాళ్ళు ఎన్నో రకాలుగా అమాయక ప్రజల నగదును దోచుకుంటున్నారని, సైబర్ నేరాల బారిన పడే వారి సంఖ్య పెరుగుతుందని అన్నారు. అందుకే ప్రతి ఒక్కరూ సైబర్ నేరాల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండి మోసపోకుండా అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఏదైనా సైబర్ నేరగాని చేతిలో మోసపోయిన లివెంటనే 1930 అనే టోల్ ఫ్రీ నెంబర్ కి లేదా ద్వారా ఫిర్యాదు చేయాలని సిపి కోరారు. ఈ కార్యక్రమం లో అడిషనల్ డిసిపి అడ్మిన్ సి.రాజు ఏ ఆర్ ఏసీపీ ప్రతాప్,మంచిర్యాల జిల్లా షీ టీమ్ ఇంచార్జి యస్.ఐ. వి. హైమ, పెద్దపల్లి షీ టీమ్ ఇంచార్జ్ ఏ.యస్.ఐ.మల్లన్న, సిబ్బంది కానిస్టేబుల్స్ సతీష్, శ్రావణ్ కుమార్,సురేష్ మరియు మహిళా కానిస్టేబుల్స్ జ్యోతి, స్నేహలత పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాలల్లో సాధికారత దిశగా పయనించాలి.....



రామగుండం ఆగస్టు 08 జనం రిపోర్టర్ :మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో కమన్పూర్ మండలంలోనీ కమన్పూర్ పోలీసు స్టేషన్, ఎం పి డి ఓ ఆఫీసు, మండల సమాఖ్య మీటింగ్, శ్రీ ఆది మహిళ శక్తి టైలరింగ్ సెంటర్ నందు పలు కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యమాన్ని ఉద్దేశించి జిల్లా మహిళా సాధికారత కేంద్ర కోఆర్డినేటర్ దయా అరుణ , జెండర్ స్పెషలిస్ట్ జే. సుచరిత లు మాట్లాడుతూ. మహిళలలో వచ్చే రకరకాల వ్యాదులు,రుతు క్రమం పరిశుభ్రత గురించి , మహిళా సాధికారత నేపథ్యం గురించి చర్చించారు. అలాగే లింగ వివక్షత, లింగ నిర్ధారణ, టోల్ ఫ్రీ నెంబర్లు, సైబర్ నేరాల గురించి సంక్షేమ పథకాలు వాటి ఆచరణ గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎం పి డి ఓ సురేష్ ,ఎస్ ఐ ఎం. చంద్రశేఖర్, ఏ పి ఎం శైలజ శాంతి, సిసి ఎల్లమ్మ, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు సరస్వతి, మండల సమాఖ్య అధ్యక్ష, కార్యదర్శి , మండల కమిటీ సభ్యులు, ఈ జి ఎస్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## డి ఐ ఈ ఓ ను సన్మానించిన వోకేషనల్ లెక్చరర్స్




వనపర్తి జిల్లా ఆగస్టు 08 జనం రిపోర్టర్ : జిల్లా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ అధికారిగా నియమించబడ్డ ఏ అంజయ్య ను గురువారం ఆత్మకూరు ఒకేషనల్ లెక్చరర్స్ జిల్లా కేంద్రంలో ఘనంగా సన్మానించారు. ఒకేషనల్ లెక్చరర్స్ డి ఐ ఈ ఓ గారిని ఘనంగా సన్మానించారు. గోపాల్పేట డిఐఓ ఆఫీస్ నందు ఒకేషనల్ లెక్చరర్స్ పి చంద్రశేఖర్ రెడ్డి విఎస్ శ్రీనివాసులు ఉదయ భాస్కర్ రెడ్డి టీజే విశ్వేశ్వర్ డిఐఓ ను శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు.

## గంజాయి విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్...



నిజామాబాద్ ఆగస్టు 08 జనం రిపోర్టర్ : నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో గల నవీపేట్ రైల్వే స్టేషన్ సమీపంలో సయ్యద్ రఫిక్ అనే వ్యక్తి గంజాయి విక్రయిస్తున్నట్లు వచ్చిన సమాచారం మేరకు ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ సిఐ వెంకటేష్ , ఎస్సై నరసింహ చారి, సిబ్బంది భూమన్న, భోజన్న, అవినాష్, ఉత్తమ్, విష్ణు, రామ్ బచ్చన్, లక్ష్మణ్ ఆధ్వర్యంలో దాడి.. సయ్యద్ రఫీక్ నుండి 500 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు అనంతరం వారిని రిమాండ్ కు తరలించారు అని తెలిపారు.

## సర్పంచ్ ఎన్నికల్లో ఎస్సీ రిజర్వేషన్ కేటాయించాలని డిపిఓ కు వినతి

రామడుగు, ఆగస్టు 08 జనం రిపోర్టర్ : రామడుగు మండల కేంద్రానికి సర్పంచ్ ఎన్నికల్లో ఎస్సీ రిజర్వేషన్ కేటాయించాలని డిపిఓ కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా దళిత సంఘాల నాయకులు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సర్పంచ్ వ్యవస్థ ఏర్పడ్డ నుండి ఇప్పటివరకు రామడుగు మండల కేంద్రానికి ఎస్సీ రిజర్వేషన్ కేటాయించలేదని దీనితో ఎస్సీలకు అన్యాయం జరుగుతుందని అన్నారు. మండలంలోని అన్ని గ్రామాలకు ఎస్సీ రిజర్వేషన్ కేటాయించడం జరిగిందని రామడుగు మండల కేంద్రంతో పాటు గోలి రామయ్య పల్లి దత్తోజుపేట గ్రామాలకు మాత్రమే ఎస్సీ రిజర్వేషన్ కాలేదని ప్రస్తుతం రానున్న సర్పంచ్ ఎన్నికల్లో భాగంగా మండల కేంద్రానికి ఎస్సీ రిజర్వేషన్ కేటాయించాలని మండల కేంద్రంలోని దళిత నాయకులు సంబంధిత డిపిఓ రవీందర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జట్టుపల్లి వీరయ్య కలిగేటి ఎల్లయ్య నాగి శ్రీనివాస్ నెమలికొండ ప్రభాకర్ మాదం చంద్రయ్య కాంతయ్య తదితరులు పాల్గొన్నారు.

## యువతి పిర్యాదు మేరకు కేసు నమోదు

చొప్పదండి, ఆగస్టు 08 జనం రిపోర్టర్ : పెళ్లి చేసుకుంటానని నమ్మించి మోసం చేసిన వ్యక్తి ఓయ్ బాధితురాలు పిర్యాదు మేరకు కాసు నమోదు చేయడం జరిగిందని ఎస్. ఐ అనూష తెలిపారు.వివరాల్లోకి వెళితే మల్యాల మండలం తాటిపల్లి గ్రామానికి చెందిన యువతీ 24సంవత్సరాలు.రెండు సంవత్సరాల క్రితం చిటిపాక విక్రమ్ తో పెళ్లి సంబంధం కుదిరింది.అప్పటినుంచి విక్రమ్ మరియు యువతి కలిసి సినిమాలకు శిఖర్లకు తిరగడం జరిగింది.తాను దుబాయ్ వెళ్లి వచ్చిన తర్వాత పెళ్లి చేసుకుంటాను అని నమ్మించి దుబాయ్ వెళ్లి తిరిగి వచ్చిన తర్వాత విక్రమ్ పెళ్లి చేసుకోకుండా యువతిని దూరం పెడుతూ వచ్చాడు. తర్వాత విక్రమ్ వేరే అమ్మాయిని పెళ్లి చేసుకుంటున్నాడని తెలిసి యువతి మోసపోయానని గ్రహించి చొప్పదండి పోలీస్ స్టేషన్కు వచ్చి ఫిర్యాదు చేయగా విక్రమ్ తల్లి నర్సమ్మ మరియు అతని అన్న రవి మీద కేసు నమోదు చేయడం జరిగింది.

## ఐఓసీఎల్ తాసిల్దార్ కార్యాలయాల్లో కేరళ వరద సహాయ నిధి వసూలు...



రామగుండం ఆగస్టు 08 జనం రిపోర్టర్ :గురువారం సిఐటియు రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా, కేరళ రాష్ట్రంలో కొండ చరియలు విరిగిపడి వరద భీభత్సం మూలంగా ఆస్తి, ప్రాణ నష్టం జరిగిన వైనాట్ ప్రజానీకానికి సహాయం అందించడం లో భాగంగా ఐఓసీఎల్ లోని డ్రైవర్లు తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది నుండి రు.1235/-విరాళాలు సేకరించడం జరిగింది. సేకరించిన ఈ డబ్బును జిల్లా కమిటీ నుండి రాష్ట్ర కమిటీ ద్వారా కేరళ ముఖ్యమంత్రి సహాయ నిధికి పంపించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎన్ బిక్షపతి, కోశాధికారి ఎం రామాచారి, సిఐటియు ఎన్టిపిసి రామగుండం ఏరియా కమిటీ, కన్వీనర్, గీట్ల లక్ష్మారెడ్డి గారలు పాల్గొన్నారు.

## గుండెపోటుతో మరణించిన కానిస్టేబుల్ కుటుంబ సభ్యులకు భద్రత చెక్ అందజేత....

-పోలీస్ కుటుంబాలకు అండగా నిలుస్తాం

- పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్....



రామగుండం ఆగస్టు 08 జనం రిపోర్టర్ :రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి జోన్ గోదావరిఖని 1 టౌన్ లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తూ పి. ప్రవీణ్ పీసీ .3386 గుండెపోటుతో మరణించగా, ఆయన భార్య అనూషకి భద్రత ఎక్స్గ్రేషియా 5,49,000 (ఐదు లక్షల నలబై తొమ్మిది వేల రూపాయల ) చెక్ ను గురువారం రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ తన కార్యాలయం లో వారికి అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా మరణించిన కానిస్టేబుల్ కుటుంబ ప్రస్తుత స్థితిగతులను సీపీ అడిగి తెలుసుకోవడంతో పాటు, వారి కుటుంబానికి పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, ప్రభుత్వపరంగా అందాల్సిన ఇతర బెనిఫిట్లను తక్షణమే అందజేసేవిదంగా చూస్తామని తెలియజేశారు. పోలీస్ సిబ్బంది కుటుంబాల సంక్షేమం పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబర్చడం తో పాటు వారి కుటుంబాలకి అండగా ఉంటామని సీపీ అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి. రాజు, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, ఏఓ అశోక్ కుమార్, సూపరిండెంట్ సంధ్య, రామగుండం పోలీస్ కమిషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్లాకుంట పోచలింగం పాల్గొన్నారు.

## ఆర్మ్డ్ సిబ్బందికి రెయిన్ కోట్స్ అందజేసిన సిపి ....

-క్షేత్రస్థాయిలో పని చేసే పోలీస్ సిబ్బంది సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత

-పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్....



రామగుండం ఆగస్టు 08 జనం రిపోర్టర్ :రామగుండము పోలీస్ కమీషనరేట్ లో పని చేస్తున్న సిబ్బంది సంక్షేమానికి ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగు తుందని అన్నారు. వర్షాకాల సమయంలో విధినిర్వహణలో భాగంగా వెసుకోవడానికి పోలీస్ సిబ్బంది సంక్షేమం కోసం లో భాగంగా వచ్చిన రెయిన్ కొట్స్ ను ఆర్మ్డ్ సిబ్బందికి ఈ రోజు సిపి పోలీస్ కార్యాలయంలో రామగు ఒడము పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ. క్షేత్రస్థాయిలో పని చేసే సిబ్బంది సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని అన్నారు. నిరంతరం ఎండనకా, వాననకా రాత్రింబవళ్ళు కష్టపడి పని చేసే సిబ్బందికి అత్యవసర సమయాలలో రెయిన్ కోట్స్ ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. విధి నిర్వహణ సమయంలో అప్రమత్తంగా ఉంటు విధులు నిర్వహించాలని, ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకొని సిబ్బంది తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని సిబ్బందికి సూచించారు.



ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి.రాజు, ఏ ఆర్ ఏసీపీ ప్రతాప్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు దామోదర్, కన్న మధు , మల్లేషం, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## మండల కార్యాలయంలో న్యాయ అవగాహనా సదస్సు



మొగల్తూరు,ఆగస్టు 08 జనం రిపోర్టర్ :వితంతువులు, దివ్యాంగులు అర్హత ఉండి పింఛన్ కోసం దరఖాస్తు చేసుకున్నా వారికి పింఛన్ రాకుంటే న్యాయసేవా సాధికార సంస్థ ద్వారా అవసరమైన న్యాయ సహాయాన్ని ఉచితంగా అందిస్తామని సీనియర్ న్యాయవాది చల్లా దానయ్య నాయుడు తెలిపారు. గురువారం నరసాపురం న్యాయ సేవా సాధి కార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహనా సదస్సులో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లా డారు. దివ్యాంగులు, వితంతువులు అవసరమైన ధృవ పత్రాలు మండల రెవెన్యూ కార్యాలయంలో అందిం చాలని ఎంపీడీవో బాబ్జిరాజు తెలిపారు. న్యాయపరంగా దివ్యాంగులు, వితంతువులు పొందాల్సిన హక్కు ల పై న్యావాది ఫణికర్ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సిడిపివో ఊర్మిళ, ఐకెపి ఏపిఎం సుబాషిణి, లీగల్ సర్వీసెస్ సభ్యులు వై.దేవేంద్ర ఫణికర్, సతీష్, సిహెచ్ వెంకటేశ్వరరావు, విఆర్వోలు, పారా లీగల్ వాలంటీర్లు, డాక్వా మహిళలు పాల్గొన్నారు.

## ఎంపీ ఎంఎసిఎస్ బోనస్ పంపిణీ..



పొన్నూరు ఆగస్టు 08 జనం రిపోర్టర్ : 2023 -24 ఆర్థిక సంవత్సరమునకు గుంటూరు జిల్లా పాత పొన్నూరు పాల కేంద్రంలో ఎంపీ ఎంఎసిఎస్ బోనస్ పంపిణీ కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సంగం డెయిరీ పాలకవర్గ సభ్యులు బోర్రు రామారావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మొత్తం 58 మంది రైతులకు వందకి ఆరు రూపాయలు చొప్పున 213136/- రూపాయలు బోనస్ పంపిణీ చేసినారు. ఈ కార్యక్రమంలో అప్పికట్ల చిల్లింగ్ సెంటర్ మేనేజర్ కాట్ర నరేష్ బాబు, మాట్లాడుతూ సంగం డెయిరీ అభివృద్ధికి సంగం డైరీ చైర్మన్ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ ఎంతో కృషి చేస్తున్నట్టు బోర్రు రామారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం డైరీ సూపర్వైజర్ గంగాధర్, సొసైటీ అధ్యక్షురాలు కొప్పాక నగరాజకుమారి , పాలకవర్గ సభ్యులు, పాల ఉత్పత్తిదారులు, టిడిపి నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పాఠశాల కమిటీ ఎన్నికలు ప్రశాంతం




నందలూరు, ఆగస్టు 08 జనం రిపోర్టర్ : మండల పరిధిలోని 55 పాఠశాలల్లో పాఠశాల విద్యా కమిటీ ఎన్నికలు గురువారం ప్రశాంతంగా ముగిసాయి. 40 ప్రాథమిక పాఠశాలలు, 3 ప్రాథమికోన్నత పాఠశాలలు, 10 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, రెండు గురుకుల పాఠశాలల్లో ఎన్నికలు నిర్వహించారు. పాటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, నందలూరు ఉర్దూ ఉన్నత పాఠశాలలో మాత్రమే పోటీ జరిగింది. జ్యోతి బా పూలే గురుకుల పాఠశాలలో చైర్మన్ గా వేణుగోపాల్, వైస్ చైర్మన్ గా సుజాతమ్మలు గెలుపొందారు. అదేవిధంగా ఆడపూరు ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో చైర్మన్ గా మురళి, వైస్ చైర్మన్ గా అశ్విని ఎన్నిక అయ్యారు. చింతకాయలపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో తోకల వెంకటరమణ చైర్మన్ గా ఎంపిక అయ్యారు. స్థానిక ఎస్ ఐ మహమ్మద్ అబ్దుల్ జహీర్ ఆధ్వర్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు.

## ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా లక్ష రూపాయలు ఇన్చార్జి పిఓ శ్రీను కుమారు అందజేసిన ఎమ్మెల్యే బాలరాజు



బుట్టాయిగూడెం ఆగస్టు 08 జనం రిపోర్టర్ : ఏలూరు జిల్లా బుట్టాయిగూడెం మండలం ని సందర్శించిన పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు , ట్రైనింగ్ కి అర్హత ఉన్నవారిని తీసుకొని వారికీ సరైన ట్రైనింగ్ ఇవ్వాలని, వారికీ అన్ని సదుపాయాలు ఉండేలా చూడాలి సిబ్బందిని కోరారు, అనంతరం డైనింగ్ హాల్, వంట శాలను..., వెదురు కర్రలతో తయారు చేసిన క్రాఫ్ట్, జ్యుట్ బ్యాగ్స్, వెదురు బుట్టలు, కుర్చీలు, తదితర వస్తువులని పరిశీలించారు. ఇచ్చిన మాట ప్రకారం రేపు జరగబోయే ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలకు పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఇంచార్జి శ్రీను కుమారు సమక్షంలో కార్యక్రమాకి 1,00,000/- రూపాయలు అందించారు.

## మేండోరా పేదలకు భూ కబ్జాలు చూపాలి...

### అఖిలభారత ప్రగతిశీల రైతుసంఘం (ఎ ఐ కె పి ఎస్) రాష్ట్ర ప్రధానకార్యదర్శి వి .ప్రభాకర్ డిమాండ్.......



నిజామాబాద్ ఆగస్టు 08 జనం రిపోర్టర్ : భీంగల్ మండలం లోని మెండోరా గ్రామానికి చెందిన వడ్డెర పేదలు సాగు చేస్తున్న భూములకు అధికారులు కబ్జాక్ చూపించాలని, అటవీశాఖ వేధింపులను నిలిపివేయాలని అఖిలభారత ప్రగతిశీల రైతుసంఘం (ఎ ఐ కె పి ఎస్)రాష్ట్ర ప్రధానకార్యదర్శి వి. ప్రభాకర్ డిమాండ్ చేశారు. గురువారం నాడు జిల్లా కలెక్టర్ కు మెండోరా పేదలతో కలిసి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు: మెండోరా లోని వడ్డెర నిరుపేదలు 70 కుటుంబాలు సర్వే నెంబర్:76 లో ప్రభుత్వ భూమిని 35 ఏళ్లుగా చదును చేసి సాగు చేసుకుంటున్నారన్నారు. రెక్కల కష్టంతో రాళ్లు బట్టి జీవనం సాగిస్తున్నారు. ఆనాటి ప్రభుత్వం ఇచ్చిన పట్టాలను ఆధారం చేసుకుని చదును చేసి పంటలు వేసుకుంటే, అటవీశాఖ అధికారులు తమ భూమిగా అడ్డుకుని వేధిస్తున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం చెబుతున్నట్లు నిరుపేదలకు సాగు భూములు పోడు భూములకు పట్టాలిస్తామని చెప్పినట్లుగా తక్షణమే ప్రస్తుతం భూమిలేని నిరుపేదలందరికీ సాగు కబ్జాలు చూపించి భూముల అందజేయాలని ఆయన కోరారు. అనేక ద పాలుగా లబ్ధిదారులు ఇట్టి భూముల కోసం వినతులు చేయడంతో పాటు, ఆందోళనలకు పూనుకున్న పట్టించుకోవడం లేదన్నారు. విండోరా నిరుపేదల సమస్యను ఎన్నిసార్లు ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకువచ్చిన ఇక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా ఉందన్నారు. అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్నా చెవిటి వాడి ముందు శంఖం ఊదినట్లేనన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పేదలకు భూమి కబ్జాలు చూపించకుంటే పెద్ద ఎత్తున ఆందోళనకు పూనుకుంటామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్)మాస్ లైన్ రాష్ట్ర నాయకులు పి.రామకృష్ణ, సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ భీంగల్ మండల కార్యాదర్శి కె. రాజేశ్వర్ ఎఐపికెఎస్ జిల్లా నాయకులు జి. నడ్పినర్సయ్య, సిపిఐ (ఎమ్ఎల్) మాస్ లైన్ డివిజన్ నాయకులు ఆర్.దామోదర్, బి .బాబన్న, మండల నాయకులు . రమేష్, బి. కిశోర్, కె. ఆశిస్, డి.రమేష్, రాజన్న, ఎ .నర్సయ్య, వెంకటేష్, నర్సిములు, భూమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ ఎల్ సి కాల్వలను పరిశీలించిన ఎమ్మెల్యే



నార్పల ఆగస్టు 08 జనం రిపోర్టర్ : వెంకటాంపల్లి సమీపంలోని హెచ్ ఎల్ సి కాల్వలను ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ, టిడిపి జిల్లా నాయకులు ఆలం వెంకట్ నరసా నాయుడుతో కలిసి పరిశీలించారు. శిథిలావస్థలో ఉన్న కాల్వలను చూసి ఆవేదన వ్యక్తం చేశారు. గత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం నీటిపారుదల శాఖను, అభివృద్ధిని విస్మరించడం వల్ల హెచ్ ఎల్ సి కాలువలు శిథిలావస్థకు చేరుకున్నాయని తెలిపారు. వర్షంలో తడుస్తూనే కాల్వలను పరిశీలన చేశారు. హెచ్ ఎల్ సి కాల్వల దుస్థితి ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకొని వెళ్తామని, తొందరలో మరమ్మత్తులు చేపడుతామని తెలిపారు. హెచ్ ఎల్ సి కాల్వల పరిస్థితి పై నివేదికను తయారుచేసి ఇవ్వాలని హెచ్.ఎల్.సి అధికారులను ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ఆదేశించారు.

## పంట నమోదును తనిఖీ చేసిన జిల్లా వ్యవసాయ అధికారి

నార్పల ఆగస్టు 08 జనం రిపోర్టర్ :మండలంలోని బొందలవాడ, బండ్లపల్లి గ్రామాల్లో జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని ఉమామహేశ్వరమ్మ పంట నమోదును గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ రైతులకు పలు సూచనలు అందించారు. పంట నమోదు వల్ల రైతులకు ప్రభుత్వం నుండి రాయితీలు పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. ఖరీఫ్ సీజన్లో రైతులు సాగుచేసిన పంటలను తప్పనిసరిగా ఈ క్రాప్ నమోదు చేయించుకోవాలని తెలిపారు. మండలంలో 2250 ఎకరాల్లో వేరుశెనగ, 545 ఎకరాల్లో కంది పంట, 50 ఎకరాల్లో మిగతా వ్యవసాయ పంటలు సాగు చేశారని తెలిపారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి చెన్న వీరస్వామి, వ్యవసాయ సహాయకులు, గ్రామ రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## ఆకుల విజయ్ బాబుకు సత్కారం



నార్పల ఆగస్టు 08 జనం రిపోర్టర్ : పాఠశాల నిర్వహణ కమిటీ ఎన్నికల్లో గెలుపొందిన అభ్యర్థులు టిడిపి నేత ఆకుల విజయబాబును పూలమాలలు వేసి గురువారం ఘనంగా సన్మానించారు. మండల కేంద్రంలోని చైతన్య కాలనీలో ఎంపీపీ పాఠశాల నిర్వహణ కమిటీ చైర్మన్గా ఎన్నికైన సరస్వతి, మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల నిర్వహణ కమిటీ చైర్మన్గా ఎన్నికైన త్రివేణి ఆకుల బాబుకు కృతజ్ఞతలు తెలిపి ఘనంగా సన్మానించారు. తమ విజయానికి మద్దతుగా నిలిచి ఎన్నికకు సంపూర్ణ సహాయ సహకారాలు అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు వెంకటాంపల్లి సాయినాథ్ రెడ్డి, తలారి తిప్పన్న, మిద్ది నాగభూషణం పలువురు పాల్గొన్నారు.

## ఆగస్టు 9న అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు పూర్తి చేశామన్న : రాష్ట్ర గిరిజన,శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి.



ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ, ఆగస్టు 08 జనం రిపోర్టర్ : గిరిజనులను ఆర్థికంగా బలోపేతం చేసి సమాజంలో సమానత్వాన్ని కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని గిరిజనులను గౌరవించుకోడానికి అంతర్జాతీయ ఆదివాసీల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుటకు అన్ని ఏర్పట్లు చేస్తున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గిరిజన నృత్యాలను తిలకించి, ఆదివాసీలచే తయారు చేయబడిన గిరిజన ఉత్పత్తుల స్టాల్స్ ను పరిశీలించి అనంతరం సహచర మంత్రులు, ప్రజాప్రతినిధులు, గిరిజన సంఘాల నాయకులు, రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారుల సమక్షంలో అంతర్జాతీయ ఆదివాసీల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని రాష్ట్ర గిరిజన, శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి తెలిపారు. అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకొని 9వ తేదీ శుక్రవారం స్థానిక తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో నిర్వహించే ఆదివాసీ దినోత్సవ వేడుకల ఏర్పాట్లను గురువారం గిరిజన, శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రతి ఏడాది ఆగస్టు 9వ తేదిన అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా నగరంలోని తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో రాష్ట్రస్థాయి ఆదివాసీ దినోత్సవ వేడుకలను నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. వివిధ ప్రాంతాలకు చెందిన ఆదివాసీల సంస్కృతులు మరియు భాషల సంరక్షణ అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. గిరిజన ప్రజల జీవన పరిస్థితులు, ఆరోగ్యం మరియు ఆర్థిక వ్యవస్థలో మార్పులను తీసుకురావాలనే లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదివాసీ దినోత్సవ వేడుకలలో పాల్గొని నేరుగా ఆదివాసీలతో మమేకమై వారి స్థితిగతులను అడిగి తెలుసుకొని గిరిజనల అభివృద్ధికి చేపట్టవలసిన చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవ కార్యక్రమానికి గిరిజన సంఘాల ప్రజాప్రతినిధులు, గిరిజనులు హాజరుకావాలని మంత్రి జి. సంధ్యారాణి కోరారు. ఏర్పాట్ల పరిశీలనలో మంత్రి వెంట గిరిజన సంక్షేమ కార్యదర్శి కె. కన్నబాబు, జిల్లా కలెక్టర్ డా. జి. సృజన, జాయింట్ కలెక్టర్ నిధి మీనా, నగరపాలక సంస్థ మున్సిపల్ కమీషనర్ హెచ్.ఎం. ధ్యానచంద్ర, ఆర్డీవో బీహెచ్. భవానీ శంకర్, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి జె. సునీత ఉన్నారు.

## వేద మంత్రోచ్చారణలతో నాగుల విగ్రహాలు ప్రతిష్ట



నార్పల, ఆగస్టు 08 జనం రిపోర్టర్ : మండల కేంద్రంలోని ఉయ్యాలకుంట కాలనీలో వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య భక్తిశ్రద్ధలతో నాగుల విగ్రహాల ప్రతిష్ట వైభవంగా నిర్వహించారు. నాగుల విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమంలో వేద పండితులు మహేష్ శర్మ, శ్రీ వర్ష, శేషగిరి శర్మ పాల్గొన్నారు. నాగుల విగ్రహాల ప్రతిష్టలు గంగపూజ, కలస స్థాపనం, నాగుల దేవుల హోమం లాంటి క్రతువులు నిర్వహించారు. 50 ఏళ్ల క్రితం సహజసిద్ధంగా ఏర్పడ్డ నాగుల పుట్ట స్థానంలో నాగుల విగ్రహాల ప్రతిష్టాపన జరిగింది. ఈ కార్యక్రమంలో పార్నపల్లి శ్రీనివాసులు, సిద్ధవటం జయరాం, గాండ్ల లక్ష్మీనారాయణ, మనోహర, పసావుల సుబ్బరాయుడు, బియ్యం లక్ష్మీనారాయణ, కాలనీవాసులో పాల్గొన్నారు.

## పి అంకంపాలెం పంచాయతీలో ఘన వ్యర్థాల నివారణ చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని సందర్శించిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



జీలుగుమిల్లి ఆగస్టు 08 జనం రిపోర్టర్ : ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం : పి. అంకంపాలెం పంచాయతీ లో ఘనవ్యర్థలా నిర్వహణ, చెత్తనుండి సంపద తయారీ కేంద్రా నిర్వహణ పై డివిజన్ స్థాయి కార్యక్రమనికి ముఖ్య అతిధిగా పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు తడి -పొడి ఘన వ్యర్థలను సేకరించి ఎరువుగా మార్చే వర్మీ కంపోస్ట్ యార్డలను ఎమ్మెల్యే పరిశీలించారు... నియోజకవర్గం నుండి 90% కంప్లిట్ అయి ఉన్న కంపోస్ట్ యార్డు ఉన్నందుకు సంతోషం.. కానీ గత ప్రభుత్వం పారిశుద్యం విషయం లో ఎటువంటి చర్యలు తీసుకోలేదు... కానీ కూటమి ప్రభుత్వంలో వాటి ద్వారా 100% పని జరగాలి... డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పారిశుధ్య పనులకు పూర్తి మద్దతూ ఇస్తారు.. గవర్నమెంట్ తరుపున గ్రామ శుభ్రత -అభివృద్ధి విషయం లో మన సీఎం నారా చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ ఎప్పుడుమనకు సాకారం అందిస్తారు... కావున పారిశుధ్యం సంబందించి ఎటువండి సహాయం కావాలన్నా నన్ను నేరుగా సప్రదించవచు అని ఎమ్మెల్యే చెప్పారు. కరోనా



సమయం నుండి వెనుకడుగు వెయ్యకుండా అంకంపాలెం పంచాయతీకి వారి సేవలు అందించిన ముగ్గురు పారిశుధ్య కార్మికులకు ఎమ్మెల్యే చిర్రి బాలరాజు చిరు సన్మానం చేసి, మనిషికి 5 వేలు చెప్పున్న.. మొత్తం 15వేలు రూపాయలు ఇస్తా అని ప్రకటించారు ఈ కార్యక్రమం లో ఏలూరు జిల్లా బీజేపీ కార్యదర్శి చాట్రాయి ప్రసాద్ జీలుగుమిల్లి జనసేన మండల ప్రెసిడెంట్ పసుపులేటి రాము టీడీపీ ప్రెసిడెంట్ సుంకవలి సాయి బీజేపీ ప్రెసిడెంట్ కొండపల్లి ప్రసాద్ అంకంపాలెం ఎంపీటీసీ నాలి శ్రీను ఎంపీడీఓ మంగతుయారు, సర్పంచ్ బుద్దా జగ్గారావు ,. రాజు రాజవుళ్ళ , నిఖిల్ మరియు అన్ని పంచాయతీ లు పంచాయతీ సెక్రటరీలు, సిబ్బంది, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## కనకం కుమారి పుట్టినరోజు వేడుకలు



పొదిలి ఆగస్టు 08 జనం రిపోర్టర్ : శ్రీశైలం సున్నిపెంట వాస్తవ్యులు శ్రీ కనకం కుమారి గారి పుట్టినరోజు సందర్భంగా దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పొదిలి కాలేజీ రోడ్లోని శ్రీపతి నగర్ లో 50 మందికి భోజనం పంపిణీ ఏర్పాటు చేయడం జరిగింది భోజనం అందుకున్న పేదలు పుట్టినరోజు జరుపుకుంటున్న కనకం కుమారి గారిని మనస్ఫూర్తిగా ఆశీర్వదించడం జరిగింది

## చంద్రబాబు వంటి విజనరీ కలిగిన నాయకుడు సారథ్యంలో డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ సహకారం తో కూటమి ప్రభుత్వంలో కష్టపడి పనిచేస్తాం

-రాష్ట్రాన్ని గాడిలో పెట్టడానికి చంద్రబాబు పడుతున్న కష్టాన్ని అతి దగ్గరగా చూస్తున్నాం

-నందిగామ అసెంబ్లీ నియోజకవర్గాన్ని ప్రగతి పథంలో తీసుకువెళ్తా

-ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



ఎన్టీఆర్ జిల్లా, నందిగామ, ఆగస్టు 08 జనం రిపోర్టర్ : రాష్ట్ర పునర్నిర్మా ణమే లక్ష్యంగా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. వీరులపాడు మండలం జయంతి గ్రామంలో ఎస్డీఏ చర్చి సంఘ కాపరి, మరియు సంఘస్తులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సౌమ్యను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు సంక్షేమ పాలన అందించడమే ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నా యుడు అహర్నిశలు కష్టపడుతున్నారన్నారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయిందన్నారు. దగా కోరు వైసీపీకి సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్పారన్నారు. మండలం, గ్రామంలో భారీ మెజారిటీ అందించినందుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. తాను ఎన్నికల ప్రచార పర్యటనలో వచ్చిన సందర్భంగా ఫీజు రీయింబర్స్ మెంట్ అందలేదని విద్యార్థులు వినతులు అందజేసారని కూటమి ప్రభుత్వంలో వాటి పరిష్కార దిశగా చర్యలు చేపడతామని సూచించారు. సుమారు ఎనిమిది వందల సభ్యులున్న సెవెంత్ డే అడ్వెంటిస్ట్ చర్చి నిర్మాణమునకు నిధులు మంజూరు కొరకు సంఘ కాపరి మరియు సంఘస్తులు విన్నవించగా వెంటనే దాని స్పందిస్తూ సహకారాన్ని అందిస్తానని వారికి హామీ ఇచ్చారు. గ్రామాలతో పాటు నియోజకవర్గ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం తాను చిత్తశుద్ధితో పనిచేస్తామని స్పష్టం చేసారు. ఈ కార్యక్రమంలో గ్రామ, మండల పార్టీ నాయకులు, కూటమి నేతలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.సరితకు తంగిరాల సౌమ్య 10వేల నగదు ప్రోత్సాహకం,జయంతి గ్రామంలో పాము సరిత అనే విద్యార్థికి పదవ తరగతిలో 564 మార్కులు సాధించినందుకు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేసారు. ఇంకా ఉన్నత చదువులు అభ్యసించి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరుతూ, సరితకు ప్రోత్సాహకరంగా తంగిరాల సౌమ్య రూ. 10వేలను అందజేసారు.

## పాఠశాలల అభివృద్ధికి సహకరించండి: ఎంఈఓ శ్రీనివాసరెడ్డి.



పొన్నూరు ఆగస్టు 08 జనం రిపోర్టర్ : గుంటూరు జిల్లా పొన్నూరు మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో గురువారం ఎస్ఎంసి కమిటీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయని మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఎస్కేయం మున్సిపల్ ఎలిమెంటరీ పాఠశాల పొన్నూరు, ఎలిమెంట్రీ పాఠశాల పొన్నూరు, చింతలపూడి జడ్పీ హైస్కూల ను ఆయన పరిశీలించారు. అనంతరం వివిధ పాఠశాలల్లో ఎస్ఎంసి చైర్మన్ ,వైస్ చైర్మన్, సభ్యులు, కో ఆప్షన్ సభ్యులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఉపాధ్యాయులు కమిటీలను అభినందించారు.

## మక్కినవారిగూడెం హైస్కూల్ విద్యా కమిటీ చైర్మన్ గా ఎన్నికైన రెడ్డి సత్యవాణి





టి నరసాపురం ఆగస్టు 08 జనం రిపోర్టర్ : ఏలూరు జిల్లా టీ. నర్సాపురం మండలం మక్కినవారిగూడెం జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ విద్యా కమిటీ చైర్మన్ గా ఎన్నికైన రెడ్డి సత్యవాణి వైస్ చైర్మన్ దొడ్డి సత్యనారాయణ ఎన్నికయ్యారు విద్యార్థుల తల్లిదండ్రుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు. ఈ కార్యక్రమంలో టీచర్లు విద్యార్థులు తల్లిదండ్రులు గ్రామస్తులు పాల్గొన్నారు ఎన్నికైన చైర్మన్ సత్యవాణి మాట్లాడుతూ స్కూల్లో ఏ సమస్య ఉన్న అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరిస్తానని ఆమె అన్నారు విద్యార్థులుకు అన్ని విధాల సహాయ సహకారాలు మా వంతు అందిస్తామని ఆమె అన్నారు విద్యార్థులు చదువులు పట్ల శ్రద్ధ శక్తులు కలిగి ఉండాలని ఆమె అన్నారు స్కూల్ ఆవరణ మొత్తం పరిశుభ్రంగా చాలని ఆమె అన్నారు ఎన్నికైన సభ్యులు పాల్గొన్నారు

## ఫోర్జరీ కేసు నమోదు చేసి రిమాండ్ కు పంపిన హసన్ పర్తి పోలీస్



హసన్ పర్తి మండలం ఆగస్టు 08 జనం రిపోర్టర్ : హసన్ పర్తి సీఐ జవ్వాజి సురేష్ అందించిన వివరాల ప్రకారం ఎర్రబోయిన లక్ష్మయ్య నక్కలగుట్ట హనుమకొండ నివాసి తన యొక్క భూమి ఎల్లాపూర్ గ్రామ శివారులో డాక్యుమెంట్ నెంబర్ 19572 / 2022 సర్వే నెంబర్ 75/సి/1 భూమిని కొందరు వ్యక్తులు ఫోర్జరీ ద్వారా డాక్యుమెంటన్ మార్పు చేసి సుమారు నాలుగు ఎకరాల 27 గుంటల భూమిని కబ్జాకు గురి చేశారు ఇందులో భాగంగా దొంగ డాక్యుమెంట్లు సృష్టించినందుకు గాను అతనిపై ఫోర్జరీ కేసు నమోదు చేసి వారిని ఈరోజు హసన్ పర్తి సీఐ సురేష్ రిమాండ్ కు తరలించడం జరిగినది నిందితుల యొక్క వివరాలు ఏ వన్ గా మండల ఆదిరెడ్డి సన్నాఫ్ సాయి రెడ్డి వయసు 71సంవత్సరాలు కులం రెడ్డి కులం,వృత్తిరీత్యా బిజినెస్, నివాసం ఇంటి నెంబర్ 2-4-124/8/1/53 కూడా కాలనీ టీవీ టవర్ లస్కర్ సింగారం హనుమకొండ సెల్ 9494800898 ఏ టూ కాసర్ల దేవేందర్ రెడ్డి సన్నాఫ్ రాజిరెడ్డి వయస్సు 48 సంవత్సరాలు కులం,రెడ్డి కులం వృత్తిరీత్యా బిజినెస్ ఇంటి నెంబర్ 2-8-189 కాపు వాడ వడ్డేపల్లి హనుమకొండ సెల్9704222472 ఏ3 చిలువేరు సురేందర్ సన్నాఫ్ రాజయ్య వయసు 47 కులం వృత్తిరీత్యా బిజినెస్ 2-209 మెట్టు రమణ కాలనీ రోడ్ నెంబర్ 3 మడికొండ కాజిపేట్ పరారీలో ఉన్నారు ఇలాంటి కబ్జాలు పాల్పడిన ఫోర్జరీ కాగితాలు సృష్టించిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు ఉంటాయని ఇందు మూలంగా తెలియజేచేశారు .

## కేరళ లోని వాయనాడు వరద బాధితుల సహాయార్థం ఎన్టిపిసి ప్లాంట్ గేట్ 2 వద్ద రామగుండం ఇండస్ట్రియల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఎన్టిపిసి కార్మికుల నుండి వరద సహాయ నిధి 2,889/-రూ సేకరించిన సిఐటియు....

రామగుండం **ఆగస్టు 08 జనం రిపోర్టర్ :** సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా కేరళ లోని వాయనాడు వరద బాధితుల సహాయార్థం గురువారం ఎన్టిపిసి ప్లాంట్ గేట్ 2 వద్ద రామగుండం ఇండస్ట్రియల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో, ఎన్టిపిసి కార్మికుల వద్ద నుండి వరద సహాయ నిధి 2,889/-రూ సేకరించి, సిఐటియు జిల్లా కమిటీ ద్వారా రాష్ట్ర కమిటీకి పంపించారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు గిట్ల లక్ష్మారెడ్డి, నాంసాని శంకర్ మాట్లాడుతూ. కేరళలోని వయనాడ్ జిల్లాలో అర్ధరాత్రి ప్రజలు గాఢనిద్రలో ఉండగా వారిపై విరుచుకుపడిన ప్రకృతి విపత్తు, ప్రజల ప్రాణాలను గాల్లో కలిపేసిందని, ఊహించని ఈ పరిణామం దేశప్రజలను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని తెలిపారు.వయనాడ్ లో జరిగిన ప్రకృతి విలయానికి అక్కడ ప్రజలు విగత జీవులయ్యారని,చాలా మంది చెట్టుకొకరు, పుట్టకొకరు అన్నట్టుగా అక్కడ పరిస్తితి వుందని, ప్రధానంగా వయనాడ్ ప్రాంతం దారుణంగా దెబ్బతిన్నదని,ఇప్పటికీ ఈ విషాదం నుంచి ప్రజలు పూర్తిగా కోలుకోలేదన్నారు.ఇంకా సహాయక చర్యలు జరుగుతూనే ఉన్నాయి. వందల మంది ప్రజలు వరదలు కొట్టుకుపోయారు. ఊర్లకు ఊర్లే మునిగిపోవడం అత్యంత విషాదకరం. వందల్లో మృతులు ఉంటారని తెలుస్తుంది, వేలల్లో ప్రజలు నిరాశ్రయులయ్యారు. కేరళా ప్రభుత్వం వేగంగా సహాయక చర్యలు చేపడుతుందని తెలిపారు. సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మానవతా దృక్పథంతో ఈరోజు కార్మికుల వద్ద నుండి విరాళాలు సేకరించి,సిఐటియు జిల్లా కమిటీ ద్వారా రాష్ట్ర కమిటీకి పంపించడం జరిగిందని, ఈ విరాళాలు ఇచ్చి సహకరించిన కార్మికులకు యూనియన్ తరపున ధన్యవాదాలు తెలియజేశారు.విరాళాల సేకరణలో నాయకులు ఏం రామాచారి, దండ రాఘవరెడ్డి, కే రాజకుమార్, కే మల్లేష్, టి రవీందర్, హుస్సేన్ రెడ్డి, టి మల్లయ్య, రవి, వేణు, సాంబయ్య, నారాయణరెడ్డి పాల్గొన్నారు.

## ఏకగ్రీవంగా ఎస్ఎంసి కమిటీ ఎన్నిక



వేటపాలెం,**ఆగస్టు 08 జనం రిపోర్టర్ :**స్థానిక జడ్పీహెచ్ పాఠశాలలో గురువారం ఎస్ఎంసి ఎన్నికలు ప్రధానోపాధ్యాయుడు ఎం శేఖరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. చెరుకూరి రాంబాబు చైర్మన్ గా బండ్ల భారతి వైస్ చైర్మన్ గా ఇతర సభ్యులుగా మరో 13 మంది ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ముందుగా ప్రతి తరగతి నుంచి ముగ్గురు చొప్పున ప్రతినిధుల్ని ఎన్నుకున్నారు బుద్ధి మోహన్ రావు, గుంటూరు శివ శంకర్, కటకం వెంకట నారాయణారావు, లలితా పరమేశ్వరి, భవానీ దేవి, చైతన్య ఎద్దు రత్నం, శవనం విజయవర్ధన్ రాజు, లక్ష్మీ నర సింహం ఇతర ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పర్యవేక్షించారు. పాఠశాల అభివృద్ధికి, సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని నూతన కమిటీ ప్రమాణ స్వీకారం చేసింది

## నవాబుపేట ప్రభుత్వం కళాశాల
# సమస్యలు తీర్చండి సారు.!!

### చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్యను కలిసిన ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సురేష్వర స్వామి..!!



వికారాబాద్ జిల్లా.**ఆగస్టు 08 జనం రిపోర్టర్ :** వికారాబాద్ జిల్లా పరిధిలోని నవాబ్ పేట మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నిర్మించి గత కొన్ని సంవత్సరాలు గడుస్తున్న సందర్భంగా ప్రభుత్వ కళాశాల అని పేరు చెప్పుకోవడం తప్పకళాశాలలో చదువుకుంటున్న విద్యార్థులు పడుతున్న ఇబ్బందులు ఎవరు తీరుస్తారో మరి ఎవరిని అడగాలో అర్థం కావడం లేదు అందుకని మండల పరిధిలోని ఉన్న స్థానికుడైనటువంటి అన్న యాదన్న కళాశాల సమస్యలు కనీసం తీరుస్తాడు అని కళాశాల అధ్యాపకులతో సమావేశమై వారితో కలిసిచేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య గ్రామానికి చేరుకొని వారికి శుభాకాంక్షలు తెలిపారు.వెంటనే ఎమ్మెల్యే వారిని కలిసి కళాశాలలో విద్యార్థులు అందరూ ఎలా ఉన్నారు వారికి ఏమన్నా సమస్యలు ఉన్నాయా అంటూ వాళ్లను అడిగినారు. వెంటనే కళాశాల ప్రిన్సిపాల్ మరియు అధ్యాపకులు ఆయనకు కళాశాలలో ఉన్న సమస్యలను వివరించారు. వెంటనే ఎమ్మెల్యే కాలే యాదయ్య నీ కళాశాలలో ఉన్న సమస్యలను నేను వెంటనే తీరుస్తాను మీకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నేను ఉన్నాను అంటూ ఆయన మాట ఇచ్చారు. మీ కళాశాలలో ఏమైనా సమస్యలు ఉంటే వాటిని త్వరలోనే పరిష్కరిస్తా నన్నారు.



కార్యక్రమంలోప్రిన్సిపాల్ తో పాటు ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపక బృందం తో మర్యాదపూర్వకంగ తెలుసుకున్నారు. త్వరలో నే అన్ని సమస్యలు పరిష్కరిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు మంజుల ,నరేష్, రమేష్, శ్రీనాథ్, వెంకటయ్య, కరుణాకర్, డాకేశ్వర్, సందీప్, కీర్తిసమియేల్, రవీందర్ నాయక్, ఉషారాణి, శివకృష్ణ, పాల్గొన్నారు.

## అప్పలరాజుగూడెం ఎంపీపీ స్కూల్ చైర్మన్ గా ఎన్నికైన కన్నాటి అచ్చేశ్వరరావు



టి నర్సాపురం **ఆగస్టు 08 జనం రిపోర్టర్ :**ఏలూరు జిల్లా టి .నర్సాపురం మండలం అప్పలరాజుగూడెం ఎంపీపీ స్కూల్ చైర్మన్ గా ఎన్నికైన కన్నీటి అచ్చేశ్వరరావు వైస్ ప్రెసిడెంట్ గుర్రం సూర్య కుమారి ఎన్నికయ్యారు టీచర్లు విద్యార్థి తల్లిదండ్రుల సమక్షంలో ఎన్నిక చేశారు. చైర్మన్ మాట్లాడుతూ పాఠశాలలో ఏ సమస్య ఉన్న అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరిస్తానని ఆయన అన్నారు. విద్యార్థులకు ఉపాధ్యాయుల సమక్షంలో ప్రతి సమస్య పరిష్కరించి విద్యార్థులకు మేలు జరిగే విధంగా చేస్తానని ఆయన అన్నారు. విద్యార్థులు చదువుల పట్ల శ్రద్ధ శక్తులు కలిగి ఉండాలని ఆయన అన్నారు పాఠశాలలో నా వంతుగా సహాయ సహకారాలు అందిస్తానని ఆయన అన్నారు. పాఠశాలలో ఉన్న సమస్యలు ఏవైనా అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యను వెంటనే పరిష్కరించే దిశగా నేను ఉంటానని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు తల్లిదండ్రులు కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు

## గ్రామపంచాయతీ కార్మికులను
# వెంటనే పర్మనెంట్ చేయాలి..!!

### -కాంగ్రెస్ నాయకులు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి..!!
### -సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్.!!



వికారాబాద్ జిల్లా **ఆగస్టు 08 జనం రిపోర్టర్ :** చేవెళ్ల మండల కేంద్రంలో తెలంగాణ గ్రామ పంచాయతి వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా విధులు బహిష్కరించి ర్యాలీ నిర్వహించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 12769 గ్రామ పంచాయతీలలో దాదాపు 52,000 మంది గ్రామపంచాయతీ కార్మికులు విధులు నిర్వహిస్తున్నారని అన్నారు గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గ్రామ పంచాయతీ కార్మికులు 24 రోజులు సమ్మె చేస్తే కాంగ్రెస్ నాయకులు వచ్చి వారి టెంట్ల వద్ద కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే గ్రామపంచాయతీ కార్మికులందరినీ పర్మనెంట్ చేస్తామని ఉద్యోగ భద్రత కల్పిస్తామని కనీస వేతనాలు అమలు చేస్తామని హామీ ఇచ్చారు హామీ ఇచ్చి ఎన్నికలలో వారి ఓట్లతో గెలిచారని అన్నారు కాంగ్రెస్ నాయకులు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలని లేనిపక్షంలో ఆందోళనలు ఆందోళన ఉధృతం చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో సిఐటియు మొయినాబాద్ మండల నాయకులు ప్రభుదాస్ గ్రామపంచాయతీ యూనియన్ చేవెళ్ల మండల అధ్యక్షులు నరసింహ మొయినాబాద్ మండల అధ్యక్షులు అంజనేయులు గౌడ్ షాబాద్ మండల ఉపాధ్యక్షులు తాళ్లపల్లి నరసింహ యాదయ్య శంకర్పల్లి మండల కార్యదర్శి సుజాత 4 మండలాల గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

# గురి చూసి కొట్టిన చంద్రబాబు,

ఆంధ్రప్రదేశ్ లో అసెంబ్లీ ఎన్నికలు జరిగే కొన్ని నెలలకు ముందు ఉమ్మడి కర్నూలు జిల్లాలో అనేక అక్రమాలు జరిగాయని వెలుగు చూసింది. వేల కోట్ల రూపాయల విలువైన భూములు కొట్టేయడానికి అప్పటి వైసీపీ నాయకులు అనేక ప్రయత్నాలు చేశారని తెలిసింది. అయితే ఎన్నికల సమీపించడంతో రిజిస్ట్రేషన్లు చేయించుకోలేని కొందరు వైసీపీ నాయకులు తరువాత కూడా ఫ్రీహోల్డ్ భూములు కాజేయడానికి ప్రయత్నించారని వెలుగు చూసింది.

### వైసీపీ లీడర్స్ లో వణుకు, ఆ భూముల రికార్డులు

అయితే ఇంతలో ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం రావడంతో ఆ వైసీపీ నాయకులు ఇప్పుడు టెన్షన్ పడుతున్నారని తెలిసింది. ముఖ్యంగా నంద్యాల పట్టణం సమీపంలోని భూ దోపిడీ దారులపై అనేక మంది బాధితులు ఫిర్యాదులు చెయ్యడంతో వెంటనే రిజిస్ట్రేషన్లు నిలిపివేయాలని కూటమి ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. కూటమి ప్రభుత్వం ఆదేశాలతో భూములు లాక్కోవాలని ప్రయత్నించిన వైసీపీ నాయకులు అయోమయంలో పడ్డారని తెలిసింది. ఇదే సందర్భంలో కొందరు భాదితులు మాజీ మంత్రి, టీడీపీ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ సహాయంతో కూటమి ప్రభుత్వానికి ఫిర్యాదులు చేశారు. సమాచారం తెలుసుకున్న కూటమి ప్రభుత్వం నంద్యాల జిల్లాలోని పలు చోట్ల భూముల రిజిస్ట్రేషన్లు నిలిపివేయాని ఆదేశాలు జారీ చేసింది. జగన్ ప్రభుత్వం గత ఏడాది ఎసైన్డ్ భూములకు పూర్తి యాజమాన్యం హక్కులు కల్పిస్తూ ఆదేశాలు జారీ చేసింది.

### టీటీడీలో డిప్యూటేషన్లు, వలస పాలనకు చెక్, చంద్రబాబు, పవన్ కల్యాణ్

ఎసైన్డ్ భూములు ఉన్న వారిని, డీ పట్టా భూముల లబ్దీదారులను



బలవంతంగా లాక్కొన్నారని, అయితే అంతలోనే అసెంబ్లీ ఎన్నికలు రావడం, ఆంధ్రప్రదేశ్ లో ప్రభుత్వం మారిపోవడం వైసీపీ నాయకులు సైలెంట్ అయ్యారని తెలిసింది. చేతికి వచ్చిన భూములు వెనక్కి వెళ్లిపోవడం, కూటమి ప్రభుత్వం రిజిస్ట్రేషన్లు నిలిపివేయడంతో ఆ విషయం వైసీపీ నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారని తెలిసింది. ఆళ్లగడ్డ, నంద్యాల, బనగానపల్లె, నందికొట్కూరు, శ్రీశైలం, డోన్ ప్రాంతాల్లో కొన్ని వేల ఎకరాల భూములు ఫ్రీహోల్డ్ ప్రక్రియలో ఉన్నాయని అధికారులు అంటున్నారు. నంద్యాల జిల్లాలోనే కాకుండా ఉమ్మడి కర్నూలు జిల్లాల్లోని చాలా మండలాల్లో అసైన్డ్ భూములపై, ఫ్రీహోల్డ్ భూములపై కన్ను వేసిన వైసీపీ నాయకులు ఇప్పుడు హడలిపోతున్నారని తెలిసింది.

సంప్రదించిన వైసీపీ నాయకులు ఆ భూములను లాక్కొవడానికి ప్రయత్నించారని ఆరోపణలు ఉన్నాయి. అయితే ఎదురు తిరిగిన ఆ భూముల యజమానులను బెదిరించి వారిని నుంచి కొన్ని భూములను

# నందిగ్రామ్ - హత్యాయత్నాలు

స్వాతంత్ర్యానంతరం కూడా జాతీయ పోరాట విలువలను బుద్ధదేవ్ భట్టాచార్య పాటించారు. సామాన్యుడిగా అందరికీ చేరువయ్యే బుద్ధదేవ్ వ్యక్తిత్వం అతనిని ప్రత్యర్థులకు కూడా ఆమోదయోగ్యమైనదిగా చేసింది. 18 ఏళ్లు పైగా మంత్రిగా, 11 ఏళ్లు ముఖ్యమంత్రిగా చేసినా ఆయన సామాన్యుడిగానే జీవించారు. బుద్ధదేవ్ సాంస్కృతిక సంస్థల రూపశిల్పిగా ప్రసిద్ధి చెందారు. సినిమా, కవిత్వం మరియు నాటకం ఇష్టమైన మాధ్యమాలు. జర్నలిస్టులు, రచయితలతో స్నేహం చేశారు. సొంతంగా కవిత్వం, నాటకాలు రాశారు. ప్రపంచ అత్యుత్తమ రచనలను బెంగాలీలోకి అనువదించారు. బెంగాల్లో సీపీఐ-ఎం, లెఫ్ట్ ఫ్రంట్ నాయకుడు ప్రమోద్ దాస్ గుప్తా బుద్ధదేవ్ను రాజకీయ రంగంలోకి తీసుకొచ్చారు. 1977లో పశ్చిమ బెంగాల్లో సీపీఐ-ఎం నేతృత్వంలోని లెఫ్ట్ ఫ్రంట్ అధికారంలోకి వచ్చినప్పుడు, బుద్ధదేవ్ భట్టాచార్య కూడా ముప్పై మూడేళ్ల వయసులో నియాసభలోకి ప్రవేశించారు. ప్రముఖ కాంగ్రెస్ నేత ప్రఫుల్లకంటి ఘోష్ ని ఓటమి ఓడించారు. మొదటి అవకాశంలో కమ్యూనికేషన్ మరియు సాంస్కృతిక మంత్రి పదవిని ఆయన చేపట్టారు. దక్షిణ కోల్కతాలోని ఎర్రకోట జాదవ్పూర్ నుంచి వరుసగా మూడుసార్లు విజయం సాధించారు. జ్యోతిబసు మంత్రివర్గంలో 10 సంవత్సరాలు కమ్యూనికేషన్ మరియు సాంస్కృతిక విభాగాలను నిర్వహించారు. అతను 1996లో హోంమంత్రి అయ్యాడు. జనవరి 99 నుండి నవంబర్ 2000 వరకు ఉపముఖ్యమంత్రి అయ్యారు. 2000, నవంబర్ 6న జ్యోతిబసు రాజీనామా చేసిన తర్వాత బుద్ధదేవ్ యాభై ఆరేళ్ల వయసులో పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి అయ్యారు. గూరా?లాండ్ తిరుగుబాటును ఎదుర్కోవడంలో మరియు రాజకీయ పరిష్కారాన్ని కనుగొనడంలో ముఖ్యమంత్రిగా ఆయన సాధించిన గొప్ప విజయాలలో ఒకటి. సాంస్కృతిక రంగం, పోలీసు శాఖలలో ఆయన కృషి ప్రశంసనీయం.



పశ్చిమ బెంగాల్ మాజీ ఇంటెలిజెన్స్ చీఫ్ దిలీప్ మిత్ర 2000లో రాసిన "ఆపరేషన్ బ్లాక్ స్టిలెట్టో, మై ఇయర్స్ ఇన్ ఇంటెలిజెన్స్" పుస్తకంలో బుద్ధదేవ్ అనేక హత్యాప్రయత్నాలను ఎదుర్కొన్నారని పేర్కొన్నారు. ఈ విషయం ప్రభుత్వ వర్గాల్లో బయటపెట్టి ఇన్ని సంవత్సరాలు అయినా బయట పెద్దగా చర్చకు రాలేదు. 2001 నుంచి 2008 మధ్య కాలంలో బుద్ధదేవ్పై మూడు సార్లు హత్యాయత్నాలు జరిగాయని.. అయితే ఆ నివేదికలు సకాలంలో ముఖ్యమంత్రికి చేరలేదని పుస్తకంలో పేర్కొన్నారు. కోల్కతాలోని ఐఎస్ఐ స్లీపర్ సెల్లో సభ్యుడిగా ఉన్న అబ్దుల్లాను విచారించగా కీలక సమాచారం అందింది. బుద్ధదేవ్ను మావోయిస్టులు, పీపుల్స్ వార్ గ్రూప్ తమ బద్ధశత్రువుగా భావించి జంగల్ మహల్ను సందర్శించినప్పుడు అతడిని హత్యకు యత్నించారని దిలీప్ మిత్రా చెప్పారు. నవంబర్ 2008లో, సాల్బన్లో జిందాల్ స్టీల్ ప్లాంట్కు శంకుస్థాపన చేసిన తర్వాత, తిరిగి వస్తుండగా మందుపాతర పేల్చే ప్రయత్నం కూడా జరిగింది. కాని ఆ రోజు బుద్ధదేవ్ తప్పించుకున్నారు. నందిగ్రామ్ పోరాటం ముసుగులో బుద్ధదేవ్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా మొత్తం తిరోగమన శక్తులు ఏకమయ్యాయి. దీని వెనుక పెద్ద కుట్ర దాగి ఉంది. ఆ సమయంలో మార్క్సిజాన్ని గుడ్డిగా వ్యతిరేకించే మీడియా తిరోగమన శక్తుల పక్షాన నిలిచింది. ఆందోళనకారులపై కాల్పులు జరపడం ముఖ్యమంత్రికి తెలియదనే విషయాన్ని కూడా దాచిపెట్టారు. బెంగాల్ ప్రభుత్వ హయాంలో విరాలీ పుండా వ్యతిరేక శక్తులకు పెద్ద అంతర్జాతీయ కుట్ర ఉందని దిలీప్ మిత్రా వెల్లడించడం ద్వారా ధృవీకరించబడింది.

### హత్యలకు గురవుతున్న అవామీ లీగ్ నేతలుగుర్తించిన 29 మృతదేహాల్లో 20 ఆ పార్టీ నాయకులవే

### బంగ్లాదేశ్లో సడలని ఉద్రిక్తత

### ఢాకా: బంగ్లాదేశ్లో ఉద్రిక్తత కొనసాగుతోంది.

# వెంటాడి.. వేటాడి ఊచకోత

ఒకపక్క తాత్కాలిక ప్రభుత్వ అధినేతగా మొహమ్మద్ యూనస్ గురువారం రాత్రి ప్రమాణం చేయనుండగా బుధవారమూ పలు ప్రాంతాల్లో హింసాత్మక ఘటనలు చోటు చేసుకున్నాయి. షేక్ హసీనా ప్రభుత్వం వైదొలగినా ఆమె పార్టీ అవామీ లీగ్కు చెందిన పలువురు నేతలు ఊచకోతకు గురవుతున్నారు. మూడు వారాలకు పైబడిన హింసాకాండలో 469 మంది ఇప్పటివరకు మృత్యువాత పడ్డారు. 29 మృతదేహాలను గుర్తించగా వాటిలో 20 అవామీలీగ్ నేతలవే కావడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. ఆ పార్టీ నేతల్ని లక్ష్యంగా చేసుకుని ఆందోళనకారులు ఎక్కడికక్కడ వెంటాడి, వేటాడి దాడులకు తెగబడుతున్నారు. అశోక్తలాలో ఒక మూక మాజీ కౌన్సిలర్ ఇంటికి నిప్పు పెట్టిన ఘటనలో ఐదుగురు టీనేజర్లు, మరొకరు సజీవదహనమయ్యారు. భద్రత బలగాలపైనా, పోలీసు స్టేషన్లపైనా దాడులు తప్పడం లేదు. యువనటుడు శాంతోను, దర్శకుడైన అతడి తండ్రిని ఆందోళనకారులు అతి కిరాతకంగా చంపేశారు. వారు తమను లక్ష్యంగా చేసుకున్నట్లు తెలుసుకున్న తండ్రీకుమారులు చాంద్పుర్లోని స్వగ్రామానికి పారిపోయేందుకు ప్రయత్నించారు. మార్గమధ్యలోనే ఆందోళనకారులు వీరిని అడ్డుకున్నారు. ఆత్మరక్షణ కోసం కాల్పులు జరపాలని వీరు ప్రయత్నించినా ఉపయోగం లేకపోయింది. నిరసనకారులు వీరిని చుట్టుముట్టి కర్రలతో కొట్టి చంపేశారు. హసీనా తండ్రి షేక్ ముజిబుర్ రెహమాన్ జీవితచరిత్ర (బయోపిక్) ఆధారంగా తీసిన చిత్రంలో శాంతో నటించారు. నటోరె అనే ప్రాంతంలో ఒక ఎంపీ ఇంటికి నిరసనకారులు నిప్పుపెట్టారు. ఆ ఇంటి గదులు, బాల్కనీలు, మేడపైనా మృతదేహాలు లభ్యమయ్యాయి. మరో కళాకారుడు ఏళ్లతరబడి శ్రమించి తయారు

## శ్రీవారి భక్తులకు మరింత పారదర్శకంగా దర్శన, వసతి..!!

### మధ్యవర్తులు , దళారీల బెడద లేకుండా చర్యలు -? ?టీటీడీ..!!



వికారాబాద్ జిల్లా **ఆగస్టు 08 జనం రిపోర్టర్ :** దేశ విదేశాల నుండి ప్రతిరోజు తిరుమల శ్రీవారి దర్శనానికి విచ్చేసే భక్తులకు టీటీడీ కల్పిస్తున్న దర్శనము, వసతి తదితర సేవలు దళారుల ప్రమేయం లేకుండా, మరింత పారదర్శకంగా నేరుగా అందించేందుకు టీటీడీ చర్యలు తీసుకుంది. ఇందులో భాగంగా టీటీడీ భక్తులకు ఆఫ్లైన్ (కౌంటర్ సేవలు) మరియు ఆన్లైన్ (వెబ్ పోర్టల్) రెండింటిలోనూ అందించే సేవలను అనేక మంది మధ్యవర్తులు భక్తులను మోసం చేసి, భారీ మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నారు. గత ఏడాది కాలంగా ఆన్లైన్ లో (రూ. 300/- ప్రత్యేక ప్రవేశ దర్శనం, డిప్, వసతి, ఆర్జిత సేవాలు, వర్చువల్ సేవలు మొదలైనవి) మరియు ఆఫ్లైన్ లో (ఎస్ ఎస్ డి టోకెన్లు, వసతి) తదితర సేవల బుకింగ్లపై ఇటీవల టీటీడీ విచారణ జరిపింది. ఇందులో ఒకే మొబైల్ నంబర్, మెయిల్ ఐడీలు ఉపయోగించి మధ్యవర్తులు బల్క్ బుకింగ్ పొందినట్లు విచారణలో తెలిసింది.

## మహిళా సంఘాలు పారిశ్రామికవేత్తలు గా ఎదగాలి.
## డి.ఆర్.డి.ఏ.ప్రాజెక్ట్ డైరెక్టర్. కిరణ్ కుమార్.



ఆమదాలవలస.**ఆగస్టు 08 జనం రిపోర్టర్ :** మహిళా స్వయం శక్తి సంఘాలలో సభ్యులు తీసుకున్న రుణాలను సద్వినియోగ పరుచుకొని ఎక్కువమంది మహిళా పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ పెద్దింటి కిరణ్ కుమార్ తెలిపారు. గురువారం స్థానిక మండల సమాఖ్య కార్యాలయంలో తమ్మినేని ధనలక్ష్మి అధ్యక్షతన జరిగిన సిబ్బంది సమీక్షా సమావేశంలో పాల్గొని మాట్లాడారు. మహిళా సంఘాలు అన్నీ తమ స్వంత నిధులైన పొదుపు నుండి సభ్యురాలి అవసరమేరకు అప్పు తీసుకోవాలని సూచించారు. ఎస్సీ ఎస్టీ సంఘాలలో అర్హులందరికీ ఉన్నతి నుంచి రుణాలు ఇప్పించాలని తెలిపారు. సభ్యురాలి ఆదాయాభివృద్ధి కార్యక్రమాలకు మైక్రో క్రెడిట్ ప్లాన్ ప్రకారం శ్రీనిధి బ్యాంకు ద్వారా రుణాలు పొందవచ్చని తెలిపారు. మహిళా మార్ట్ కు సంబంధించి మంచి ప్రణాళిక ప్రకారం సంఘ సభ్యులందరి భాగస్వామ్యంతో వ్యాపారాన్ని ప్రారంభించాలని సూచించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బ్యాంకు విల్లింగ్ తో సంఘ సభ్యులు



ఏర్పాటు చేయబోతున్న యూనిట్లకు సబ్సిడీని మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ.పీ.ఎం. కూర్మారావు తో పాటు ఏరియా కోఆర్డినేటర్ రవికుమార్, డి పి. ఏం. నారాయణరావు, క్లస్టర్ కోఆర్డినేటర్లు, అకౌంటెంట్ రోజా డేటా ఎంట్రీ ఆపరేటర్ జగదీష్ పాల్గొన్నారు.

## పుస్తకాల ట్యాబ్ పంపిణీ కార్యక్రమం
## పాల్గొన్న ఎమ్మెల్యే కూన రవి కుమార్





నియోజక వర్గం **ఆగస్టు 08 జనం రిపోర్టర్ :** ఆమదాలవలస పొందూరు మండలంలో కళాశాల విద్యార్థులకు ఈరోజు ఎమ్మెల్యే కూన రవికుమార్ చేతుల మీదుగా పుస్తకాలు మరియు ఆమదాలవలస ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ట్యాబ్ లుపంపిణీ చేశారు .అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశలో ఇంటర్మీడియట్ చాలా కీలకమన్నారు. అలాగే నేటి భవిష్యత్తుకు టిడిపి ప్రభుత్వం ముందడుగు వేస్తుందన్నారు. క్రమశిక్షణతో కూడిన విద్యను ఒక విద్యార్థి అలవర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు టిడిపి నాయకులు పార్టీ శ్రేణులు కార్యకర్తలు విద్యార్థులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## జిల్లా కలెక్టర్ వచ్చి పరిశీలించి చూస్తే చౌక్కాకుల బంధ తొలగిస్తే

### - రైతులకు సాగునీరు సమస్యలితీరినట్టే
### - రైతన్న ఆవేదన గగ్గోలు పెడుతున్నా గ్రామస్తులు
### - కబ్జా దారులు దౌర్జన్యాలు అధికారులే అరికట్టాలి







శ్రీకాకుళం రూరల్ మండలం **ఆగస్టు 08 జనం రిపోర్టర్ :** ఆమదాలవలస మున్సిపాలిటీ పరిధిలో ఉన్న అర్బన్ చింతాడ రెవెన్యూ పరిధిలో ఉన్న ఆరో వార్డు సప్తపురాలు కాళింగ మన్నయ్య పేట గ్రామం లో 290సర్వే నెంబర్ గల చౌక్కాకుల బంధ ప్రభుత్వ స్థలం ఐదు ఎకరాల అరవై సెంట్లు కబ్జా కోరాల్లో చిక్కి శూల్యంమైంది. సకాలం లో సాగు నీరు అందడం లేదని పలు మార్లు రైతులు జిల్లా యంత్రాంగం పలు సంబంధిత శాఖ అధికారులకు మరియు స్పందనలో పిర్యాదు చేశారు. పిర్యాదుల అలాగే పేపర్లో కథ నాలు మేరకు ఆర్డీవో ఎమ్మార్వో సచివాలయ సిబ్బంది స్పందించి పరిశీలించారు. పలుమార్లు అధికారి యంత్రాంగం పరిశీలనలు జరుగుతున్నాయి. తొలగించే చర్యలు లేవని రైతన్నలు గగ్గోలు పెడుతూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాగే రైతులకు సకాలంలో సాగునీరు అందించాలని ఆలోచన జిల్లా యంత్రాంగ అధికారులకు లేదని రైతులు ఆరోపిస్తున్నారు. అందులో భాగంగా అధికారులు పరిశీలించిన వెంటనే రైతులతో పాటు గ్రామ ప్రజలు పై కబ్జా దారులు పలు సమస్యలు మనసులో పెట్టుకొని కక్ష సాధింపుల దౌర్జన్యాలు దురుసుగా అడ్డదిడ్డంగా వాదించడం సంబంధం లేని విషయాలకి గొడవలు లాగడం ఫోన్ కాల్స్ లో బెదిరింపులు చేస్తున్నారట. అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని కోరారు . గ్రామంలో ఉన్న రైతులకు గ్రామస్తులుకు ఆరుబయట గ్రామం లో ఎప్పుడు ఏం జరుగుతుందో భయభ్రాంతులకు గురవుతున్నామని తెలియజేస్తూ ఏం జరిగినా ముందుగా కబ్జాదారులపై అధికారులు దృష్టి పెట్టాలని విజ్ఞప్తి చేస్తూ దానికి ప్రభుత్వ అధికారులే బాధ్యత వహించాలని కోరుతూ మాకు ప్రభుత్వ స్థలం ఆయినటి వంటి చౌక్కాకుల బంధ తొలగించి సకాలంలో సాగు నీరు అందేలా రైతులతోపాటు గ్రామస్తులు ముక్త కంఠంతో కోరుతున్నారు

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, # /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15,NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.).
Cell:9398156948,REG.RNI:APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com